ఏలూరు **ఉష్ణోగ్రతలు**
గరిష్ఠం : 42.0
కనిష్ఠం : 22.0

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.21 (బుధ)
సహారి : 4.47 (గురు)

పాఠకుల పండుగ

మా అక్షరం మీ ఆయుధం అంటూ పునః ప్రారంభమై 22 ఏళ్లుగా ప్రజాదరణ పొందుతోంది ఆంధ్రజ్యోతి. ఈ ప్రయాణంలో అక్రమార్కుల గుండెల్లో పరుగులు పెట్టించే సంచలన కథనాలను అందించింది. బడుగు, బలహీన వర్గాలకు గొంతుకై అండగా నిలిచింది. ఏటా పాఠకుల కోసం ప్రత్యేకంగా కార్ అండ్ బైక్ రేస్ పేరిట లక్కీ డ్రాలో బహుమతులను అందిస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది నవంబరు ఒకటో తేదీ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 28 వరకు నాలుగు నెలలపాటు కూపన్లు ప్రచురించింది. వేలాది మంది పాఠకులు వీటిని పూర్తి చేసి ఆంధ్రజ్యోతి కార్యాలయానికి పంపించారు. వీటి నుంచి విజేతల ఎంపిక చేసే కార్యక్రమం మంగళవారం అలంపురం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జరిగింది. శాసనసభ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు తదితరులు విజేతలను ఎంపిక చేసి వారికి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. -వివరాలు 8లో

ఆంధ్రజ్యోతి బైక్ అండ్ కార్ రేస్ విజేతల ప్రకటన

అలంపురం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో డ్రా

విజేతలను ఎంపిక చేసిన ఎమ్మెల్యేలు బొలిశెట్టి, ఆరిమిల్లి, మద్దిపాటి

బహుమతులు :
ఫస్ట్ ప్రైజ్ బైక్..
సెకండ్ ప్రైజ్..
థర్డ్ టీవీ..

పాఠకుల మధ్య సందడిగా కార్యక్రమం



- **ప్రథమ బహుమతి : బైక్**
  అబ్బిన గోపాల కృష్ణ, కొమ్ముగూడెం, తాడేపల్లిగూడెం
- **ద్వితీయ బహుమతి : ఫ్రిజ్**
  బి.లక్ష్మీఅంజలి, అత్తిలి
- **తృతీయ బహుమతి : టీవీ**
  యు.నాగభూషణం, మార్టేరు

100 మందికి కన్సొలేషన్ బహుమతులు

అలంపురం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో డ్రా తీసి విజేతలను ప్రకటిస్తున్న ఎమ్మెల్యేలు, ముఖ్య అతిథులు

విజేతలకు ఫోన్ చేసి అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ, మద్దిపాటి వెంకట్రాజు →






అధికారులతో సమీక్షా సమావేశంలో జేసీ ధాత్రిరెడ్డి

సీఎం పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ పరిశీలన

పోలవరం మార్చి 25(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 27న పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు రానున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. హిల్‌వ్యూ పాయింట్ హెలీప్యాడ్, ప్రాజెక్ట్ పనుల ప్రాంతాలు, పార్కింగ్, వీఐపీ గ్యాలరీ, సమావేశ హాలు పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, ఆర్డీవో ఎంవీ.రమణ, డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, డీఎస్‌వో ప్రతాపరెడ్డి, డీసీహెచ్‌ఎస్ పాల్ సతీష్, జిల్లా ఫైర్ ఆఫీసర్ సీహెచ్ రత్నబాబు ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కిశోర్





గొట్టి రవికుమార్‌తో మంత్రి కొలుసు పార్థసారధి

అభివృద్ధిపై సీఎం దిశా నిర్దేశం

నేడు కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్

(ఏలూరు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఏలూరు జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బుధవారం ముఖ్యమంత్రికి వివరించనున్నారు. అమరావతి సచివాలయంలో మంగళవారం జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పలు అభివృద్ధి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. రెండో రోజు ఆయా జిల్లాల్లో అభివృద్ధి పనులపై కలెక్టర్లు 20 నిమిషాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. ఏలూరు జిల్లాకు సంబంధించి 25 అంశాల వరకూ ఉండవచ్చని చెబుతున్నారు. ప్రధానంగా రానున్న ఏడాది కాలంలో వ్యవసాయ, ఉద్యానశాఖల్లో చేపట్టబోయే అభివృద్ధి అంశాలపై కలెక్టర్ వివరించనున్నారు. వీటితో పాటు జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలు, అటవీ సంరక్షణ, ఆక్వా కల్చర్‌లో తీసుకుంటున్న సంస్కరణలను వెట్రిసెల్వి వివరిస్తారు. వ్యవసాయ పరంగా రైతులకు అందిస్తున్న రుణాలు, మంచినీటి పథకాల అభివృద్ధికి నిధుల ప్రాధాన్యతను వివరించే అవకాశం ఉంది. జిల్లాలో సత్యసాయి మంచినీటి పథకాలతో పాటు అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలు, ప్రజా ఫిర్యాదులు, వికేంద్రీకరణ అంశాలను కలెక్టర్ వివరించనున్నట్లు సమాచారం. తొలి రోజు సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కేపీఎస్ కిశోర్ పాల్గొన్నారు.

సహకారం ఆన్‌లైన్



కైకలూరులో సొసైటీ రికార్డుల మూసివేతకు సర్టిఫై చేస్తున్న డీసీవో శ్రీనివాస్

నెలాఖరుకు సహకార సంఘాల కంప్యూటరీకరణ

జిల్లాలోని సహకార సంఘాల్లో రైతులకు పారదర్శకంగా సేవలు అందనున్నాయి. అవినీతి,అక్రమాలకు చెక్‌పెట్టేలా ఆన్‌లైన్ సేవలకు అధికారులు మార్గం సుగమం చేశారు. దాదాపుగా ఏడు నెలలు నుంచి సంఘాల్లో రికార్డుల కంప్యూటరీకరణపై సుదీర్ఘ కసరత్తు చేశారు. సాఫ్ట్‌వేర్ అనుసంధానంతో సంఘాల పాలన తర్వాత గాడిన పడుతోంది. ఇప్పటికే దాదాపు 83 సహకార సంఘాల్లో ఆన్‌లైన్ సేవలందుతుండగా మిగిలిన సొసైటీల్లో నెలాఖరుకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఏప్రిల్ 1 నుంచి జిల్లాలోని అన్ని సొసైటీల్లో ఆన్‌లైన్ కార్యకలాపాలు నిర్వహించనున్నారు.

- 83 సొసైటీల్లో అందుబాటులో ఆన్‌లైన్ సేవలు
- 75 సంఘాల్లో నెలాఖరు నాటికి పూర్తి
- పాత రికార్డులు అప్‌డేట్ చేసిన అధికారులు
- ఏప్రిల్ 1 నుంచి పూర్తిస్థాయి లావాదేవీలు

ఏలూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సహకార సంఘాల్లో లావాదేవీలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఈ మేరకు అధికారులు రికార్డులు అప్‌డేట్ చేసి కంప్యూటరీకరణ వేగవంతం చేశారు. అధికారుల నిరంతర సమీక్షలు, అవసరమైన సాంకేతిక సహకారంతో ఇప్పటికే 83 సహకార సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో జనవరి నెలాఖరు నుంచి ఈ కార్యక్రమంలో భాగంగా సంఘాల్లో రికార్డుల అప్‌డేట్ చేయడంలో కొంత జాప్యం చోటు చేసుకుంది. అన్ని సహకార సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించాలని సహకారశాఖ కమిషనర్ అహ్మద్‌బాబు విధించిన గడువు ఈ నెల 7న ముగిసింది. ఉన్నతాధికారుల అనుమతితో మిగిలిన సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తి చేయడానికి జిల్లా అధికారులు ముందడగు వేశారు. 15 రోజుల క్రితం చాలా సొసైటీల్లో 50 శాతం కూడా పాత రికార్డులు అప్‌డేట్ కాలేదు. కొన్ని చోట్ల 20 నుంచి 40 శాతం కూడా చేయలేదు. అధికారుల కృషితో ప్రస్తుతం దాదాపు పూర్తయ్యే దశకు వచ్చాయి. సగం సహకార సంఘాల కంప్యూటరీకరణ పూర్తి కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకా 75 సంఘాలకు పైగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయడంపైన అధికారులు దృష్టి పెట్టారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు.

పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ లావాదేవీలు

సహకార సంఘాల కంప్యూటరీకరణ ఈ నెలాఖరుకు పూర్తికానుంది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకున్నాం. ఇంకా 75 సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తి కావలసి ఉంది. ఏప్రిల్ 1 నుంచి జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు రైతులు, సొసైటీల వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తాం.

ఆరిమిల్లి శ్రీనివాస్, జిల్లా సహకార శాఖ అధికారి

డివిజన్‌ల వారీగా ఇలా..

ఏలూరు జిల్లా వ్యాప్తగా 158 సహకార సంఘాల కంప్యూ టరీకరణకు రూ.12 కోట్ల మేర ఖర్చుపెట్టారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లో జాప్యం వలన ఆన్‌లైన్ ప్రక్రియ సాగుతూ వచ్చింది. కైకలూరు పరిధిలో 47 సంఘాలకు 43, నూజివీడు పరిధిలో 52 సంఘాలకు 20, ఏలూరు పరిధిలో 77 సంఘా లకు 19 సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తయింది. ఇక్కడ మాన్యువల్‌గా బిల్లులు రాయడం నిలిపేశారు. ఇప్పటి వరకు ఉన్న రికార్డులను జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ తనిఖీ చేసి, ఆన్‌లైన్ కోసం సర్టిఫికెట్ ఇవ్వనున్నారు. 75 సంఘాల్లో వేగంగా పూర్తికాకపోవడానికి ప్రధానంగా ఇక్కడ పెట్రోల్ బంకులు, జన ఔషధి (జనరిక్ మందుల) షాపులు, సూపర్ బజార్లు తదితర వ్యాపారాలు సాగుతున్నాయి. సాంకే తికపరంగా ఇక్కడ డేటా అప్‌డేట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం పాత లావాదేవీల డేటా ఎంట్రీలను పూర్తి చేశారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా

70 ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యం

జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా

చింతలపూడి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ ఏడాది 70 వేల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యమని, 66 వేల మంది రైతులను ప్రోత్సహించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ పాషా తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ప్రకృతి వ్యవసాయం సాగులో నవధాన్యాల ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. వాటివల్ల భూ సారం పెరుగుతుందని, నాణ్యమైన పంటలు పండుతాయని, ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. నవధాన్యాల సాగులో రైతలుకు మహిళా సంఘా లు సహాయ సహకారాలు అందిస్తాయన్నారు. సమావేశంలో ఏడీఏ బి.నాగకుమార్, డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు, అదనపు డీపీఎం వెంకటేశ్, మండల సమాఖ్య అధికారి కమల, లింగపాలెం, చింతలపూడి వ్యవసాయ డివిజన్, మండల అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు పాల్గొన్నారు.

అధికారితో..

ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్‌కు చెందిన సమస్యలు, తాగునీటి సమస్యలు, సచివాలయాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై 26వ తేదీ బుధవారం ఉదయం 11-12 గంటల మధ్య 'ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్' నిర్వహించనుంది. ప్రజలు 94937 42399 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలిపితే వాటి పరిష్కారానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కె.భీమేశ్వర్ చర్యలు తీసుకుంటారు.



రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయండి

లోక్‌సభలో ఎంపీ పుట్టా మహేశ్

ఏలూరు టూటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు మంగళవారం ఆయన ఒక నివేదిక సమర్పించారు. ఏలూరులో ఎంపీ కార్యాలయ సిబ్బంది వివరాలు తెలియజేశారు. భద్రాచలం, కొవ్వూరు బ్రాడ్‌గేజ్ లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. గుడివాడ జంక్షన్ నూజివీడు, మధిర కొత్త రైల్వే లైన్ నిర్మించాలన్నారు. నూజివీడు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల వెయిటింగ్ హాల్, మరుగుదొడ్లు, మండపాలు, లిఫ్టులు, బెంచ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. ఏలూరు పవర్‌పేట రైల్వేగేటు వద్ద అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిర్మించాలని, అమృత్ భారత్, స్టేషన్ ప్రాజెక్టులో 73 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేయాలన్నారు. నేషనల్ రైల్‌ప్లాన్ దక్షిణకోస్తా రైల్వే జోన్‌ను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. అమరావతి రైల్వే లైన్ మంజూరు చేయాలన్నారు. పలు సమస్యలను లోక్‌సభ దృష్టికి తీసుకెళ్లారు. పిల్లల అక్రమ రవాణా కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీస్‌స్టేషన్‌లో మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ, శిశు అభివృద్ధి ఆధ్వర్యంలో 1098 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ వాత్సల్య పోర్టల్‌తో ట్రాక్‌చైల్డ్ పోర్టల్‌తో అనుసంధానం చేయాలని ఎంపీ మహేశ్ కోరారు.

ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ రాయితీ

ఏలూరు టూటౌన్ / జంగారెడ్డిగూడెం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ ఇస్తున్నట్లు డీఎంఏ ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం నుంచి ఈ నెల 31 లోపు ఆస్తిపన్ను చెల్లించేవారికి రాయితీ వర్తిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ సంవత్సరానికి జూన్‌లోపు, రెండో అర్ధ సంవత్సరానికి డిసెంబరులోపు పన్నులు చెల్లించని వారు 2శాతం వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని జంగారెడ్డిగూడెం మునిసిపల్ కమిషనర్ కెవి.రమణ తెలిపారు. ప్రభుత్వం ఆ రెండు శాతం వడ్డీపై 50 శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే వడ్డీతో పాటు పన్ను చెల్లించినవారికి కూడా రాయితీ వర్తిస్తుందని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో జమ అవుతుందన్నారు.



మెరుగులు దిద్దకముందు

మెరుగులు దిద్దుకున్న జైన్ దేవుని విగ్రహం

ఆచంట, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : ఆచంటలోని శ్రీమదనగోపాల స్వామి సన్నిధిలో ఉన్న జైనుల అతి పవిత్రమైన 23వ తీర్థంకరుడైన చతుర్ముఖి పార్శ్వనాథు జైన్ దేవుని విగ్రహాన్ని ఎట్టకేలకు ఇటీవల గ్రామస్థులు, అధికారుల సమక్షంలో జైనులకు అప్పగించారు. ఈ విగ్రహాన్ని ఆచంటలో ఉన్న శ్రీశ్వేతాంబర్ జైన్ దేవుని ఆలయంలో ఉంచారు. ఈ విగ్రహానికి గుజరాత్‌కు చెందిన నీరక్ నాయడ్, కిరీటబాయ్ రాజు మెరుగులు దిద్ది సుందరంగా తీర్చిదిద్దారు. ఇప్పుడు ఈ విగ్రహం ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. మూడు నెలల అనంతరం విగ్రహానికి జైన్ గురువుల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించి భక్తులు దర్శనార్థం ఉంచుతామని ట్రస్టు కమిటీ చైర్మన్ అజిత్ కుమార్ జైన్, సభ్యులు తెలిపారు.



మెరుగులు దిద్దిన తరువాత



క్రీడాకారులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

సెంట్రల్ జోన్ పోటీల్లో వట్లూరు క్రీడాకారుల ప్రతిభ

పెదపాడు, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : జేఎన్‌టీయూకే ఆధ్వర్యంలో విజయవాడ, కాకినాడ, ఏలూరులో ఇటీవల జరిగిన సెంట్రల్ జోన్ పోటీల్లో ప్రతిభ చూపిన పెదపాడు మండలం వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మంగళ వారం బహుమతు లను అందజేశారు. కళాశాల ఎం.డి. సాయిరోహిత్, ప్రిన్సిపాల్ ఎం.మురళీధరరావులు మాట్లాడుతూ ఏలూరులో హ్యాండ్ బాల్(మహిళలు), కాకినాడలోని సూరంపాలెంలో ఖోఖో(మహిళలు), అథ్లెటిక్స్, విజయవాడలో ఖోఖో(పురుషులు) క్రికెట్ పోటీలు నిర్వ హించగా తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారన్నారు. ఆయా పోటీల్లోని విజేతలను ప్రోత్స హిస్తూ రూ.1.20 లక్షల విలువైన నగదు బహుమతులను అందజేసి నట్టు తెలిపారు. కార్యక్రమంలో పీడీ కె.మధుబాబు, ఎస్.స్వప్న, రామ ధనుంజయ పాల్గొన్నారు.

అయోమయం

- మెడికల్ కాలేజీ భవన నిర్మాణాలపై లేని స్పష్టత
- ఆగస్టు 1వ తేదీ నాటికి అప్పగించాలని ఆదేశాలు
- ఇంకా మిగిలి ఉన్న 35 శాతం పనులు
- సీనియర్ హాస్టల్స్‌కు స్థలం కొరత
- టీచింగ్ సిబ్బంది క్వార్టర్స్ తూచ్

ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాల ఉండాలని తెలుగుదేశం ప్రభుత్వం 2018లో ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఏలూరుకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. 2019 తర్వాత ప్రభుత్వం మారడంతో జగన్ ప్రభుత్వం ఏలూరులో కాదని చింతలపూడి రోడ్డులో 33 ఎకరాల్లో ప్రభుత్వాసుపత్రి నిర్మాణాలు చేపడతామంటూ ఆర్భాటంగా శంకుస్థాపనలు చేశారు. అదంతా తూచ్ అంటూ చివరకు 2018లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలోనే మెడికల్ కాలేజీ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. 525 కోట్ల రూపాయల అంచనాలతో చేపట్టిన ఈ భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగడంతో పాటు అయోమయ పరిస్థితి నెలకొంది.

ఏలూరు క్రైం(ఆంధ్రజ్యోతి)



డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ఉన్న మెడికల్ కళాశాల



పునాదులతో నిలిచిపోయిన పనులు

పునాదులకే పరిమితం..

● ముందుకు కదలని దగ్గులూరు మెడికల్ కాలేజీ భవన నిర్మాణాలు

పాలకొల్లు రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వైద్య విద్యలో నవశకం అంటూ... వేల కోట్లతో పెద్ద ఎత్తున మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామంటూ ఊదరగొట్టిన గత వైసీపీ ప్రభుత్వం చివరకు భవన నిర్మాణాలు పునాదులకే పరిమితం చేసింది. పాలకొల్లు మండలం దగ్గులూరులో మెడికల్ కాలేజీ నిర్మాణానికి రైతుల నుంచి 61 ఎకరాలను సేకరించారు. 2021లో వర్చువల్ విధానంలో సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. రూ.475 కోట్లతో కేటాయించారు. దీంతో 2022 నవంబరులో వైద్య కళాశాల పనులు ప్రారంభించి రెండు భవన నిర్మాణాలకు పునాదులు తీసి కాంక్రిట్ పనులు చేపట్టి వదిలేశారు. అప్పటి నుంచీ కళాశాల భవనాలు నిర్మాణానికి నోచుకోకుండా పునాదులకే పరిమితమయ్యాయి. మెడికల్ కళాశాల పనుల్లో జాప్యంపై అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు వైసీపీ ప్రభుత్వాన్ని ఎండగడుతూ వచ్చారు. వైసీపీ ప్రభుత్వం చివరకు మెడికల్ కాలేజీ ఏర్పాటును వైద్య విద్యార్థులకు ఆశగానే మిగిల్చింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఈ భవన నిర్మాణాలను పూర్తిచేసి వైద్య కళాశాలను ప్రారంభిస్తారని వైద్య విద్యార్థులు, జిల్లా ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు.

65 శాతం పూర్తయిన నిర్మాణాలు..



నిర్మాణంలో ఉన్న బాలికల హాస్టల్

మెగా కంపెనీ ఈ నిర్మాణ పనులను చేపట్టింది. జీప్లస్ ఫోర్ పరిపాలనా భవనం, క్లాస్ రూములు, రెండు లక్షల 75 వేల చదరపు అడుగుల నిర్మాణ పనులు 65 శాతం పూర్తి చేశారు. జూనియర్ హాస్టల్స్ (బాయిస్) జీ ప్లస్ 5 విధానంలో 120 పడకల భవనాన్ని నిర్మించారు. జూనియర్ గరల్స్ హాస్టల్ జీప్లస్ 6 విధానంలో 180 పడకల భవనాన్ని నిర్మించారు. అయితే ఈ భవనంలో రెండో సంవత్సరం విద్యార్థులు ఉంటున్నారు. వారికి రీడింగ్ టేబుల్స్ ఇతర షెల్ఫ్‌లను సమకూర్చాల్సి ఉంది. ఏలూరు ప్రభుత్వాసుపత్రి ప్రస్తుతం 25 ఎకరాల స్థలం ఉండగా సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్, ఇతర కార్యాలయాలు అన్ని కలిసి ఏడు ఎకరాల 60 సెంట్లను కూడా మెడికల్ కాలేజీలో కలుపుతామంటూ ప్రతిపాదనలు చూపించి నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి అనుమతులను పొందారు. అయితే ప్రస్తుతం ఈ ఏడు ఎకరాల 60 సెంట్ల ప్రతిపాదనలను విరమించి, ఏటిగట్టు వద్ద ఎకరం 50 సెంట్లు స్థలంలో సీనియర్ హాస్టల్స్ నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు చేసిన ఆ స్థలం ఇంకా అప్పగింతలు కాకపోవడంతో, చివరకు సీనియర్ హాస్టల్స్ కూడా ఆసుపత్రి ఆవరణలోనే నిర్మించడానికి ప్రస్తుతం ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

నిర్మాణాలు పూర్తవడానికి మరో ఏడాది..



ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్

మెగా కంపెనీ చేపట్టిన భవన నిర్మాణాలు పూర్తి చేసి ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీ నాటికి అప్పగించాలని నిబంధనలు ఉన్నప్పటికీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. మరో ఏడాది పట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 2023 ఏప్రిల్ 26వ తేదీ ఏలూరుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేస్తూ 150 ప్రథమ సంవత్సర సీట్లను కేటాయించారు. ఈ నేపథ్యంలో అడ్మిషన్లు పూర్తి స్థాయిలో జరగడంతో అదే ఏడాది సెప్టెంబర్ ఒకటి నుంచి ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం కాగా అదే నెల 15న ఏలూరు పాత బస్టాండ్ సమీపంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో తాత్కా లికంగా నిర్మించిన మెడికల్ కళాశాల తరగతి గదులను ప్రారంభించారు. అప్పటి నుంచి అక్కడ తరగతులు కొనసాగుతున్నాయి. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోని ఎంసీహెచ్ బ్లాక్‌పై అంతస్తులో హాస్టల్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గత ఏడాది జాయిన్ అయిన జూనియర్ విద్యార్థులు ఈ బ్లాక్‌లో ఉన్న హాస్టల్స్‌లో ఉండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నూతనంగా నిర్మించిన హాస్టల్స్‌లో ఉంటున్నారు.



ప్రస్తుతం కొనసాగుతున్న బాలికల హాస్టల్

భవనాలు నిర్మించే వరకు యథాతథం..

ఏలూరు ప్రభుత్వాసుపత్రి 605 పడకలతో కొనసాగాల్సి ఉంది. కానీ అందుకు తగిన సదుపాయాలు ఆసుపత్రిలో లేవు, వైద్యులు లేరు. వైద్యులకు, అధికారులకు, టీచింగ్ సిబ్బం దికి క్వార్టర్స్ నిర్మాణం చేయాలని గతంలో ప్రతిపాదనలు ఉన్నప్పటికీ ప్రస్తుతం వీటిని విరమించారు. ఆసుపత్రి ఆవరణలో స్థలం కొరతే కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం సీనియర్ హాస్టల్స్ రెండూ నిర్మించాల్సి ఉంది. ఆ రెండింటికి మరో రెండేళ్ల సమయం పట్టే అవకాశాలున్నాయి. అప్పటి వరకూ పాతబ స్టాండ్ వద్ద ఉన్న మెడికల్ కాలేజీ తరగతి గదులనే వినియోగించుకోనున్నారు. అలాగే ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని ఎంసీహెచ్ బ్లాక్‌ను బాయిస్, గరల్స్ హాస్టల్స్‌కు వినియోగించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



వేదాశీర్వచనాలు అందుకుంటున్న దర్శకుడు కృష్ణ వంశీ

మావుళ్లమ్మకు దర్శకుడు కృష్ణవంశీ పూజలు

భీమవరంటౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సినీ దర్శకుడు కృష్ణవంశీ మంగళవారం భీమవరంలోని శ్రీమావుళ్లమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ ఉప ప్రధానార్చకుడు కొడమంచిలి కొప్పేశ్వరరావు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ మర్యాదలతో శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట కంతేటి వెంకటరాజు, కుక్కల బాల, సరిపిడకల రామారావు, అల్లం రమేష్, జానుపాటి మధుసూదన్‌రావు, రంగసాయి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కు తీర్చుకునేందుకే కుటుంబ సభ్యులతో కలిసి వచ్చానని తెలిపారు. తాను తాడేపల్లిగూడెంలోనే పెరిగానని అక్కడి నుంచే సినిమాల్లోకి వెళ్లానని, భీమవరం అంటే చాలా ఇష్టమన్నారు. అనంతరం బెట్టింగ్ యాప్స్ రగడ గురించి ఆయనను ప్రశ్నించగా ఎవరో బెట్టింగ్ చేస్తుంటే తానెందుకు వ్యాఖ్యలు చేయాలంటూ పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కల్వకొలను నాగ తులసీరావు

హస్తకళల రంగంలో యువత రాణించాలి

నరసాపురం రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కేవలం చదువు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే పరిమితం కాకుండా హస్తకళల రంగంలోనూ రాణించి మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని రుస్తుంబాదా అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ సమన్వయకర్త కల్వకొలను నాగ తులసీరావు అన్నారు. నరసాపురం మండలం రుస్తుంబాదలో ఏర్పాటు చేసిన హస్తకళల ప్రదర్శనలో భాగంగా చివరి రోజైన బుధవారం పాలకొల్లుకు చెందిన చాంబర్స్ కళాశాల విద్యార్థులు, కలగంపూడికి చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు హస్తకళలను తిలకించారు. ఈ సందర్భంగా ట్రేడ్ సెంటర్‌లోని సమావేశపు హాల్లో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యా వంతులైన యువతకు కేంద్ర ప్రభుత్వం ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ ఫర్ హ్యాండీ క్రాఫ్ట్ (ఈపీసీహెచ్)సంస్థతో పాటు బ్యాంకులు తమ వంతు సహకారం అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈపీసీహెచ్ న్యూఢిల్లీ డీడీ రాజేశ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ హస్తకళల రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు.

రూ 1.35 కోట్లతో ఇండోర్ స్టేడియం పనులు

తాడేపల్లిగూడెం అర్బన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : తాడేపల్లిగూడెం పట్టణంలో రూ.1.35 కోట్లతో, దాతల సహకారంతో ఇండోర్ స్టేడియం పనులు మొదలు పెట్టినట్టు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఇండోర్ స్టేడియం పనులను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజుతో కలిసి బొలిశెట్టి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ మంచి పనులకు దాతల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. టెన్నిస్, షటిల్ కోర్టు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలు మరో రెండు, మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు.

4న మినీ స్టేట్ బాడీ బిల్డింగ్ పోటీలు

భీమవరం టౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పేర్కొన్నారు. ఏప్రిల్ 4న భీమవరంలో జరిగే మినీ స్టేట్ బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా బాడీ బిల్డింగ్ జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజర్ వలవల ఫణి మాట్లాడుతూ భీమవరం టౌన్ హాల్లో 60, 65, 70, 75, 80, 85 కేజీల కేటగిరిలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు రూ.25 వేల ప్రైజ్‌మనీ అందిస్తామని, అన్ని కేటగిరిలోని మొదటి మూడు స్థానాల్లోని విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ వైస్ ప్రెసిడెంట్ పత్తి సురేష్, జిల్లా ప్రెసిడెంట్ కరారి రవిశంకర్, సెక్రటరీ షేక్ ఖాసీం, ట్రెజరర్ ఎం.వాసు, పెంటకోటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, హాజరైన భక్తులు

నేత్రపర్వంగా చెన్నకేశవుని కల్యాణం

ఏలూరు రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : శనివారపుపేటలోని చెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఉదయం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో ఉదయం, సాయంత్రం నిత్య హోమం, బలిహరణ, కోలాట కార్యక్రమం ముగిసిన తరువాత ప్రత్యేక వేదికపై స్వామి, అమ్మవార్లను ఆసీనులుగావించారు. ద్వారకాతిరుమల వేద విద్యార్థులు వేద మంత్రోచ్చారణలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, సకల దేవతల ఆశీర్వచనాల మధ్య చెన్నకేశవుని కల్యాణం వైభవంగా నిర్వహించారు.



అనూహ్యం నాటకంలోని ఓ సన్నివేశం

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

వీరవాసరం/ భీమవరంటౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వీరవాసరం కళాపరిషత్ సేవా సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత నాటిక పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. రెండో రోజు మంగళవారం జరుగుతున్న ఈ పోటీల్లో ప్రదర్శించిన అనూహ్యం నాటిక తల్లిదండ్రులను ఆలోచింపజేసింది. ఆస్తి కోసం కన్నకొడుకులు బాధ్యతా రాహిత్యంతో ఎలా ప్రవర్తించారు.. వారి ఎత్తుగడలను తల్లిదండ్రులు ఎలా తిప్పికొట్టారో అద్భుతంగా చూపించారు. ఆస్తికోసం ఘర్షణ పడుతున్న నేటి సమాజానికి జ్ఞానోదయమయ్యేలా ప్రదర్శించిన సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. కళాకారులు వారి పాత్రలకు ప్రాణం పోశారు. ఈ నాటికను తాళాబత్తుల వెంకటేశ్వరరావు రచించారు. అలాగే మరో నాటిక ఆశకదరా శివ కూడా తల్లిదండ్రులకు కనువిప్పు కల్పించేలా ఉంది. పిల్లల మీద మమకారంతో తొందరపడి ముందుగానే ఆస్తులు పిల్లల పేరున వీలునామాగా, గిఫ్ట్ డీడ్‌లు రాయడం వల్ల జరిగే పరిణామాలను వివరించారు. అందుకే వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులు తొందరపడి ఆస్తులు రాయకుండా వారివద్దే ఉంచుకోవాలని ఆస్తుల కోసం తల్లి తండ్రులను వేధించొద్దనే సందేశంతో నాటిక ప్రదర్శించారు. సామిత్రమ్మగా జ్యోతిరావు, కరుణ పాత్రను డాక్టర్ సాధినేని శ్రీజ, రాఘవపాత్ర దారిగా పి.ముత్యాలరావు, భాస్కర్‌గా ఎస్.శకంరరావు, గోపాల్‌గా గోవిందరాజుల నాగేశ్వరరావులు నటించి నాటకానికి ప్రాణం పోశారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, వ్యవసాయ అధికారులు

గ్రామీణ వ్యవసాయంపై విద్యార్థుల విశ్లేషణ

పాలకోడేరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ వ్యవసాయ కృషి - అనుభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాలకోడేరు మండలం గొరగనమూడి గ్రామంలో రాజమహేంద్రవరంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు పర్యటించారు. రైతులతో కలిసి గ్రామీణ భాగస్వామ్య వ్యవసాయంపై విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా రసాయన మందుల వల్ల నష్టాలను రైతులకు వివరించారు. ఈ సదస్సులో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.శ్రీనివాసరావు, ఉండి కేవీకే శాస్త్రవేత్తలు, సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జునరావు, డాక్టర్ ఆర్.బిందు ప్రవీణ, విద్యార్థులు భువన, సాహిత్య, వసుధ, సోమరాజు, నరసింహరాజు పాల్గొని వ్యవసాయంలో సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు.



పశువులతో రైతులు

భారంగా వెళ్తున్నాం..

గోదావరి ప్రాంతాల్లో పశువులే ఆధారం - పునరావాసాల్లో పరిస్థితులపై రైతుల్లో ఆందోళన - చేసేది లేక అమ్మకాలు

కుక్కునూరు, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి) : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న గ్రామాలకు ఇప్పటికే పరిహారం అందించారు. ఇక జూన్ నాటికి పునరావాస గ్రామాలకు నిర్వాసితులను తరలించేందుకు అధికారులు కూడా కసరత్తు చేస్తున్నారు. ఇక నేడో రేపో గ్రామాలను విడిచి పునరావాస కాలనీలకు తరలివెళ్లాల్సిన పరిస్థితి ముంచుకొస్తోంది. ఇందులో భాగంగా తరతరాలుగా పశువులను పోషిస్తూ వాటిపై ఆధారపడి జీవిస్తున్న ఎన్నో రైతాంగ కుటుంబాలున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం జీవనం సాగిస్తున్న గ్రామాల్లో అయితే పొలాలు, అటవీ ప్రాంతం గోదావరి తీర ప్రాంతం ఉండి ప్రతీ రోజు పశువులను మేతకు తోలుకెళ్లి వాటిని మేపుకుని సాయంత్రానికి ఇంటికి వస్తుంటారు. వీటిపైనే ఆధారపడి చిన్న రైతులు, గిరిజనులు, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు జీవనం సాగిస్తున్నారు.


అనువైన పరిస్థితులు కల్పించాలి

ఇప్పుడు ఉన్న ఊరు వదిలి పునరావాస ప్రాంతానికి తరలివెళ్లాల్సిన క్రమంలో అక్కడ పశువులను మేపుకోవడానికి అనువైన పరిస్థితులు ఉన్నాయోలేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు పశువులను అమ్ముకోవడానికే సన్నద్ధమవుతున్నారు. ఎన్నో ఏళ్లుగా పశువులతో మమేకమై జీవితం సాగించి ఇప్పుడు తప్పని పరి స్థితుల్లో అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. నిర్వాసితుల జీవనప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవ సరం ప్రభుత్వానికి ఉందని, పశుసంపదపై ఆధారపడి జీవనం సాగించే వారికి అనువైన పరిస్థితులు కల్పించాలని కోరుకుంటున్నారు.

జూన్ నాటికి తరలించేలా ఏర్పాట్లు..

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 41.15 కాంటూరు పరిధిలోని నిర్వాసితులను తరలించడానికి ప్రభుత్వం ఈ ఏడాది జూన్ నెలను గడువుగా నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే 41.15 కాంటూరులో ఉన్న ముంపు గ్రామాల్లోని నిర్వాసితులకు వ్యక్తిగత పునరావాస పరిహారం అందజేశారు.మిగిలిన నిర్వాసితులకు సాంకేతిక సమస్యలతో పరిహారం అందలేదు. అయితే ప్రభుత్వం జూన్ నాటికి నిర్వాసితులను తరలించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. నిర్వాసితులను తరలించి పునరావాస కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేసింది. 41.15కాంటూరు లేవిల్‌లోని నిర్వాసితులను తరలించడమే ప్రధాన లక్ష్యమని మంత్రులు, అధికారులు ఇటీవల స్పష్టం చేశారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని దాదాపు 16 గ్రామాల్లోని నిర్వాసితులు పునరావాస కాలనీలకు తరలివెళ్లనున్నారు.

తరతరాలుగా పశువులే మా సంపద : మేకల వెంకటేశ్, రైతు, కివ్వాక



తరతరాలుగా మా కుటుంబం పశువులపైనే ఆధారపడింది. వ్యవసాయానికి ఎడ్లు, పాలకోసం ఆవులను మేపుతున్నాం. మా గ్రామానికి పోలవరం పరిహారం అందింది. నాకు బ్యాంకు ఖాతాలో పరిహారం జమైంది. త్వరలో మా గ్రామాన్ని వదిలి పునరావాస కాలనీకి వెళ్లాలి. అక్కడ పశువులను మేపుకునే అవకాశం ఉందోలేదో అనే భయంతో ఇప్పుడే ఉన్న పశువులను అమ్ముకుంటున్నా. ఎంతో బాధగా ఉంది. మా లాంటి రైతాంగానికి పునరావాస కాలనీలో పశువుల కోసం తగిన ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది.

4న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఏలూరుసిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : ఈ నెల 27వ తేదీన జరగాల్సిన జడ్పీ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా పడిందని జడ్పీ సీఈవో కె.భీమేశ్వర్ మంగళవారం తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల సమావేశాన్ని వాయిదా వేశామన్నారు. ఏలూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సమావేశాలకు జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షత వహిస్తారని, ఈ సమావేశానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, అధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు.




ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు.. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అంజలి

అమ్మా నేను మోసపోయా..

- నాకు మరణం తప్ప వేరే దారి లేదు!
- ఫార్మ్‌డి ఫైనలియర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం
- పరిస్థితి విషమం, వెంటిలేటర్‌పై వైద్యం
- రాజమహేంద్రవరం కిమ్స్ బొల్లినేనిలో ఘటన

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): 'అమ్మా నా గురించి బెంగపెట్టుకోవద్దు.. నేను దారుణంగా మోసపోయా.. ఒక ఫంక్షన్‌కి రెడ్ కలర్ శారీ కట్టుకుని వెళ్లి వాడి కళ్లలో పడ్డా.. ఆ ఫంక్షన్‌కి రెడ్ కలర్ శారీ కట్టుకుని వెళ్లకుండా ఉండాల్సింది. అలా చేసి ఉంటే ఈ రోజు సంతోషంగా ఉండేదానిని.. వాడు నన్ను మోసం చేశాడు.. నాకు మరణం తప్ప వేరే దారి లేదు.. నా కోసం ఆలోచించొద్దు.. చెల్లికి మంచి వ్యక్తిని చూసి పెళ్లి చేయండి.. తాను మరణించాక తన అవయవాలను దానం చేయాలి.. తన చెల్లికి తాను మళ్లీ పాపగా పుడతా' అంటూ ఒక వైద్య విద్యార్థిని డైరీలో రాసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో ఇంటర్న్‌షిప్ చేస్తున్న వికాస్ ఫార్మసీ కళాశాల ఫార్మా డి ఫైనలియర్ విద్యార్థిని నల్లపు అంజలి(23) ఆత్మహత్యాయత్నం తీవ్రసంచలనం రేకెత్తించింది. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం గ్రామానికి చెందిన అంజలి రాజమహేంద్రవరం సమీపంలోని మధురపూడి వద్ద వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా డి ఫైనలియర్ చదువుతోంది. ఆరునెలలుగా రాజమహేంద్రవరం కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో అంజలి ఇంటర్న్‌షిప్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ నెల 23న ఆసుపత్రిలో అంజలి ఎనస్థీషియా అత్యధిక డోస్ ఇంజక్షన్ చేసుకుని కొద్ది సేపటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆమెతో కలిసి పనిచేసే సహచర సిబ్బంది గమనించి వెంటనే ఐసీయూలోకి తరలించి వైద్యం అందించారు. అయితే పరిస్థితి విషమించినా విషయం బయటకు రాకుండా ఆసుపత్రి వర్గాలు జాగ్రత్తపడ్డాయి. అయితే ఆమె డైరీలో రాసుకున్న వివరాలు బయటకు పొక్క డంతో అంజలి తల్లిదండ్రులు, బంధువులు, కళాశాల విద్యార్థినులు, విద్యార్థి సంఘాలు మంగళవారం రాజమహేంద్రవరంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. బొల్లినేని ఆసుపత్రిని ముట్టడించి ధర్నా చేశాయి. ఆసుపత్రిలో మెడికల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న దీపక్ అనే వ్యక్తి వల్లే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటన స్థలాన్ని ఏఎస్పీ సుబ్బరాజు, డీఎస్పీలు రమేష్ బాబు, భవ్యకిశోర్ పర్యవేక్షించారు. అంజలి తండ్రి నల్లపు దుర్గారావు ఫిర్యాదు మేరకు ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రాజానగరం, రాజమహేంద్రవరం ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు ఆసుపత్రికి చేరుకుని అంజలి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెప్పారు. ఆందోళన చేస్తున్న విద్యార్థినులకు మాజీ ఎంపీ భరత్‌రామ్ మద్దతుగా నిలిచారు.

దోచేశారు..

- సొంత అవసరాలకు రైతుల సొమ్ము
- ములపర్రు సొసైటీలో ఘటన
- ఏడు సంవత్సరాలైనా నేటికీ తేలని రూ.40 లక్షల లెక్క



ములపర్రులోని సొసైటీ కార్యాలయం

ఆచంట/పెనుగొండ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వాలు రైతుల సేవలు కోసం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పాటు చేశారు. ఆ సొసైటీల ద్వారా రైతులు రుణాలు తీసుకోవడం ఎరువులు తీసుకోవడం, తీసుకున్న రుణాలు చెల్లించడం జరుగుతుంటుంది. అయితే ఇదే అదునుగా చేసుకుని పాలక అధికారులు కలిసి సొసైటీలో ఉన్న డబ్బులను వారి అవసరాలకు ఎక్కువ మొత్తంలో వాడుకోవడం అధికారులు లెక్కలలో తేడా వచ్చినపుడు ఇలాంటి సంఘటనలు బయట పడటం అనేక చోట్ల తరచూ జరుగుతుంటాయి. ఇలాంటి సంఘటనే 2018లో పెనుగొండ మండలం ములపర్రులో ఉన్న హిందూ ముస్లిం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగింది. అప్పటి అధ్యక్ష, కార్యదర్శులు సొసైటీలోని డబ్బుపై కన్నేసి అడ్డదారులు తొక్కి కోట్ల రూపాయలు కాజేసినట్లు అప్పట్లోనే సొసైటీపై జరిగిన అవకతవకలు బయట పడ్డ సంఘటన విదితమే.

నేటికి రికవరీ లేదు..

ములపర్రు సొసైటీలో 2018లో అప్పటి అధ్యక్ష కార్యదర్శులు ప్రజల డిపాజిట్ సొమ్ము కోట్ల రూపాయలు తమ సొంత అవసరాలకు వాడుకున్నప్పటికీ లెక్కల్లో మాత్రం రూ. 90 లక్షలు వాడుకున్నట్లు లెక్కలు తేల్చారు. దీనిపై అప్పట్లో పాలకవర్గ సభ్యులు నిలదీయగా సొమ్ములు తిరిగి చెల్లిస్తామంటూ 20 రోజుల సమయం కోరారు. అయితే మళ్ళీ పది రోజులు పొడిగించారు.దాని తరువాత దీనిపై 51 విచారణ చేపట్టారు. కొన్ని రోజులకు ప్రజలు డిపోజిటర్‌లు, రైతులు పాలకవర్గ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి నిలదీయడంతో రూ. 50 లక్షలు చెల్లించారు. ఆ సొమ్మును సభ్యులు 51 విచారణ అధికారి సమక్షంలో కొంత మంది డిపాజిట్‌దారులకు చెల్లించారు. ఈ సంఘటనపై అప్పట్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా నేటికి ఇంకా మిగిలిన రూ. 40లక్షల సంగతి తేలలేదు.

అసలు ఏం జరిగిందంటే...

సొసైటీలో నగదు జనరల్ లెడ్జర్ పుస్తకాలు వంటివి సక్రమంగా నిర్వహించలేదని సొసైటీలో సొసైటీ నిధులను దుర్వినియోగం, ఎరువుల రుణాల్లో అవకతవకలు వంటి అంశాలను గుర్తించారు. సమావేశాల్లో లెక్కలు అడిగినప్రతీ సారి సాకులు చెబుతుండటంతో సభ్యులను నిలదీయగా అసలు విషయం బయట పడింది. సెంట్రల్ కిషాన్ క్రెడిట్ కార్డు నిధి రుణాలు పేరుతోనిర్దేశిత పత్రాలు నిబంధనలు లేకుండా రూ. 10 లక్షలు పైనే మంజూరు చేసినట్లు విచారణ అధికారి తన నివేదికలో సమర్పించారు.

సొసైటీ లాభాల్లో ఉందనుకునే వారము..

సొసైటీని అభివృద్ధి చేస్తామంటే సంతకాలు పెట్టాం. సంఘ లావాదేవీలుపై ఎపుడు అడిగినా మన సొసైటీలో లాభాల్లో ఉందని చెప్పేవారు. సొసైటీలో జరిగిన అవకతవకలు విషయం తెలిశాక నిలదీశాం. దీనికి సంబంధించి అప్పట్లో ఆడిట్ సరిగ్గా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని నమ్మించి మోసం చేశారని అప్పటి పాలకవర్గ సభ్యులు పలువురు చెబుతున్నారు. అప్పట్లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి అప్పటి సొసైటీ కార్యదర్శిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. సంఘటన జరిగి ఏడు సంవత్సరాలు అవుతున్నా నేటికి ఇంకా రూ. 40 లక్షలు రికవరి చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి అధికారులు కోర్టులో కూడా వేయడం జరిగింది. ఈ సంఘటనకు పాల్పడిన అప్పటి అధ్యక్ష, కార్యదర్శులకు సంబంధించి ఆస్తులను కూడా జప్తు చేసి వారి నుంచి డబ్బు రికవరీ చేసి డిపాజిటర్లకు న్యాయం చేస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు.



1008 కలశాలతో ప్రదర్శనగా వెళ్తున్న ముత్తైదువులు

నూకాలమ్మ ఆలయంలో ఉగాది మహోత్సవాలు

జంగారెడ్డిగూడెం, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : బుట్టాయగూడెం రోడ్డులో ఉన్న శ్రీనూకాలమ్మ ఆలయంలో 61వ వార్షిక ఉగాది మహోత్సవాలను అనఘానంద స్వామి చేతుల మీదుగా మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఆలయ చైర్మన్ రాజాన సత్యనారాయణ(పండు), వెంకట రామలక్ష్మి దంపతుల సారథ్యంలో పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీగంగానమ్మ ఆలయం నుంచి 1008 ముత్తైదువులతో శోభా యాత్రగా తరలివెళ్లి శ్రీముత్యాలమ్మకు సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామ్యాపురం దత్తాత్రేయ స్వామి ఆశ్రమానికి చెందిన శ్రీ అనఘానంద స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమాల్లో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. బంగారు సూర్యనారాయణ, శివలక్ష్మి దంపతులు, గంగానమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షుడు కలగర వీర్రాజు, చింతా నాగరాజు, కందుల సురేష్, ఈమని శశికుమార్, కెఎల్ఎన్ ధనకుమార్ పాల్గొన్నారు.

మొగల్తూరు, పెనుగొండ అభివృద్ధిపై పవన్ దృష్టి

మొగల్తూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ మూలాలున్న పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్తూరు, పెనుగొండ గ్రామాలకు మహర్దశ పట్టింది. రెండు నెలల క్రితం మొగల్తూరులో డ్వామా పీడీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి పవన్ సమస్యలడిగి తెలుసుకున్నారు. తండ్రికి సంబంధించిన పెనుగొండ, తల్లికి సంబంధించిన మొగల్తూరు గ్రామాలపై పవన్ దృష్టి సారించినట్టు తెలుస్తోంది. మంగళవారం మొగల్తూరు గ్రామ పంచాయతీకి సంబంధించి సమస్యలు తెలుసుకునేందుకు ఒక ఫారెస్ట్ అధికారికి ఆదేశాలిచ్చినట్టు సమాచారం. ఈ మేరకు మొగల్తూరు పంచాయతీ పరిధిలోని 18 కీలక సమస్యలను గుర్తించి ఫారెస్ట్ అధికారికి విన్నవించారు. ఈ నెల 28న ఉదయం మొగల్తూరు, మధ్యాహ్నం పెనుగొండలో గ్రామాభివృద్ధిపై అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరపు నుంచి అధికారులు హాజరై గ్రామస్థుల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్టు తెలిసింది.

చోరీ కేసులో ఒకరికి ఏడు నెలల జైలు

నరసాపురం, మార్చి25(ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో ఓ ముద్దాయికి నరసాపురం సివిల్ సీనియర్ డివిజన్ జడ్జి ఏడు నెలల జైలు శిక్ష విధించారు. యలమంచిలి మండలం పెనుమర్రు గ్రామానికి చెందిన ఉండ్రాజవరం పెద్దింట్లు ఇంట్లో 2024 జూన్ 8న అర్థరాత్రి అంతా నిద్రలో ఉన్న సమయంలో తూర్పు గోదావరి జిల్లా రాజోలు మండలం కాంట్రేనిపాడుకు చెందిన రేకపల్లి నాగరాజు అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడి రూ.70 వేల నగదు, నాలుగు బంగారు ఉంగరాలు, ఒక బ్రాస్ లెట్ తీసుకుని పరారయ్యాడు. ఆసమయంలో యలమంచిలి ఎస్ఐ కె.శివన్నా రాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి దొంగ నుంచి నగదు, బంగారం రికవరీ చేసి నాగరాజును కోర్టులో హాజరుపర్చారు. నేరం రుజువు కావడంతో నాగరాజుకు ఏడు నెలల జైలు శిక్ష విధించారు.

30న భీమేశ్వర స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు



భీమవరం టౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): భీమవరంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో 30న నిర్వహించే ఉగాది వేడుకల బ్రోచర్‌ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మంగళవారం ఆవిష్కరించారు. ఉగాది వేడుకల కమిటీ అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, రంగసాయి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థల్లో విశేష సేవలందిస్తున్న వారికి ఉగాది పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు.

మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఉప ఎన్నికలపై సమీక్ష

ఏలూరుసిటీ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ నెల 27న రెండు ఎంపీపీ పదవులకు, రెండు మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవులకు, ఒక కోఆప్షన్ సభ్యుని పదవికి సంబంధించి ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో నిర్వహించే విధులపై డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో కె.భీమేశ్వర్‌లు మంగళవారం ఏలూరులో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికలలో బందోబస్తు నిర్వహణ ఏర్పాట్లు, వీడియో గ్రఫీ, నామినేషన్ల స్వీకరణ, ప్రత్యేక సమావేశం నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అత్తిలి, యలమంచిలి మండలాల్లో ఎంపీపీ పదవులకు, ఏలూరు జిల్లాలోని ఏలూరు, కైకలూరు మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవులకు, తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలి మండలంలో కో ఆప్షన్ పదవికి ఈ నెల 27న ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఈ నెల 27న 10 గంటలలోగా నామినేషన్లు స్వీకరించాలని, ఆ తరువాత 10 గంటల నుంచి 12 గంటల్లోపు నామినేషన్లు పరిశీలించాలని, మధ్యాహ్నం ఒంటి గంటలోగా నామినేషన్లు ఉప సంహరణ జరుగుతుందని, మధ్యాహ్నం 1గంటకు నిర్వహించే ప్రత్యేక సమావేశంలో ఆయా పదవులకు ఉప ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జడ్పీ సిఈఓ కె భీమేశ్వర్ చెప్పారు. ఈ ప్రత్యేక సమావేశంలో సమావేశానికి హాజరైన సభ్యులు చేతులెత్తటం ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని ఒకవేళ సమావేశంలో కోరం లేకపోతే 28న ఉదయం 11 గంటలకు ఉప ఎన్నిక జరుగుతుందని, అప్పటికి కూడా సభ్యుల కోరం లేకపోతే ఎన్నికల కమిషన్‌కు నివేదిక సమర్పించనున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో ఎస్‌డీసీ ఎల్.దేవకీదేవితో పాటు యలమంచిలి, అత్తిలి, కైకలూరు, ఏలూరు, పెరవలి మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులు హాజరయ్యారు.

డీపీవో కార్యాలయంలో సమీక్ష..

ఏలూరు జిల్లాలో ఈ నెల 27న ఏలూరు జిల్లాలోని 10 గ్రామ పంచాయతీల్లో (ప్రొద్దువాక, రేచర్ల, ముదుతల్లపాడు, లోకమూడి, రామసింగవరం, కొండలరావుపాలెం, దెందులూరు, ఎనికేపల్లి, భాస్కరరావుపేట, అచ్యుతాపురం)ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి మంగళవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్‌డిలతో డిఆర్‌ఓ వి.విశ్వేశ్వరరావు, డీపీవో కె.అనూరాధలు సమీక్షించారు. ఈ ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధులపై పంచాయతీ అధికారులకు వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, దీనికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఈవోపీఆర్డీలకు ఎన్నికల నిర్వహణపై డీఆర్వో, డీపీవోలు పలు సూచనలు చేశారు.

రూ.14. 22 లక్షలతో సొసైటీ ఉద్యోగి పరార్

దువ్వ సొసైటీ సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు

తణుకు రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలోని దువ్వ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్)లో స్టాఫ్ అసిస్టెంట్ రూ. 14 లక్షలు స్వాహా చేసి గ్రామం నుంచి పరారైనట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం దువ్వ గ్రామంలోని సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన సొసైటీ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు తమ బకాయిలను ఎప్పటికప్పుడు సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్‌గా పదేళ్ల నుంచి పని చేస్తున్న కొప్పిశెట్టి రామ హనుమకుమార్‌కు తమ ఫోన్ పే ద్వారా మొత్తాలను చెల్లించామన్నారు. దీనిపై స్పందించిన సొసైటీ ఇన్‌చార్జి పర్సన్ ఇన్‌చార్జి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు చెల్లించిన రూ. 14 లక్షల 22 వేల 416లను హనుమకుమార్ సొసైటీకి చెల్లించలేదని, దీనిపై పోలీసుకు ఫిర్యాదు కూడా చేసినట్లు సభ్యులకు వివరించారు. ఈమేరకు సభ్యులు ఈనెల 12వ తేదీన తణుకు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొసైటీలో సభ్యులైన సరిదే భరత్‌కుమార్, శిరిగిశెట్టి ఆదిశేషు, ఎస్.శ్రీను, చిటికెన అనంతలక్ష్మి, సుంకవల్లి సునీత, గండ్రోతు గోపాల కృష్ణ తదితరులు కొన్నేళ్లుగా తమ బకాయిలను ఫోన్‌పే ద్వారా హనుమకుమార్‌కు చెల్లించినట్టు తెలిపారు. ఈ బకాయిలు హనుమకుమార్ సొసైటీలో జమ చేయకుండా పరార్‌కావడంతో బాధితులు మంగళవారం జరిగిన సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సహకార అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని పలువురు సభ్యులు కోరారు.



పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కూటమి నాయకులు

వైసీపీ అసత్య ప్రచారాలు ఖండిస్తూ స్టేషన్‌లో ఫిర్యాదు

జీలుగుమిల్లి, మార్చి, 25 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరావుపై వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని కూటమి నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల తాటియాకులగూడెం చెందిన గంధం బోస్ హత్యకు కూటమి నాయకులకు సంబంధం ఉన్నట్లు వైసీపీ నాయకులు, సాక్షి చానల్‌లో అసత్య ప్రచారాలు వచ్చాయన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తూ పోలవరం నియోజకవర్గంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు జీలుగుమిల్లిలో మంగళవారం సమావేశం అయ్యారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై నవీన్‌కుమార్‌కు వైసీపీ నాయకుల అసత్య ప్రచారాలు, సాక్షి చానల్‌పై ఫిర్యాదు చేశారు.

పిల్లలు కలగలేదని ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పిల్లలు కలగలేదని మనస్తాపం చెంది పట్టణానికి చెందిన వసంతాటి వెంకటేశ్ (30) మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని భార్య సుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కె.జబీర్ తెలిపారు. మృతుడు వెంకటేశ్ స్థానికంగా ఉన్న ఓ చెప్పుల దుకాణంలో పనిచేస్తాడు. అతనికి సుప్రియతో వివాహం జరిగి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా తన భార్యకు పిల్లలు కలగకపోవడంతో మానసికంగా కృంగిపోతున్నాడు. మంగళవారం మృతుడి భార్య ఆమె తల్లిని తీసుకుని రాజమండ్రి ఆసుపత్రికి వెళ్ళారు. మృతుని తల్లి తన కూతురి గ్రామం వెళ్ళారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెంకటేశ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

కౌలు రైతు ఆత్మహత్య

ఏలూరు క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కౌలుకు తీసుకున్న పొలంలో వ్యవసాయం చేయడానికి అప్పులు చేశాడు. పంటలు సరిగా లేక అప్పులు తీర్చే మార్గం కానరాక ఒక రైతు పురుగుమందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టి నర్సాపురం మండలం ముత్యాలమ్మపేటనకు చెందిన జి చిన్నారావు (30)కు భార్య ప్రభావతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వ్యవసాయం చేస్తూ వ్యవసాయం కోసం అప్పులు చేశాడు. అప్పులు తీర్చే మార్గం కానరాక జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఉదయం పురుగు మందు తాగి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అత్యవసర వైద్య విభాగపు వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.

రుణాలు తీసుకుని వాయిదాలు..

కట్టనివారికి బెదిరింపులు

- పోలీసులు, లాయర్లమంటూ బెదిరింపులు
- వ్యక్తిగత ఖాతాల్లోకి సొమ్ములు
- ఏలూరు కేంద్రంగా రికవరీ ముఠా గుట్టురట్టు



నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

ఏలూరు క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : బజాజ్ ఫైనాన్స్ ఫిన్‌సర్వ్ సంస్థ ద్వారా వస్తు రూపంగాను, నగదు రూపంలోనూ రుణాలు తీసుకున్న వారి ఆర్థిక పరిస్థితి కారణంతో వాయిదాలు చెల్లించకపోతే రికవరీ ఏజెన్సీ ముఠా రంగంలోకి దిగింది. తాము పోలీసులమని, లాయర్లమని ఫోన్లు చేసి బెదిరిస్తున్నారు. బాధితుల ఫిర్యాదుతో త్రి టౌన్ సీఐ వి.కోటేశ్వరరావు, ఎస్ఐ పి.రాంబాబు, ఏలూరు సీసీఎస్ సీఐ రాజశేఖర్, ఏఎస్ఐ రాజకుమార్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణరావు వారి సిబ్బంది కలిసి ఒక బృందంగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. మొత్తం 8 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్‌కుమార్ తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంగళవారం మధ్యాహ్నం వెల్లడించారు.

ముఠా కార్యకలాపాలు ఇవి..

తిరుపతి జిల్లా ఆటోనగర్‌కు చెందిన సయ్యద్ మహ్మద్ రియాజ్ (28) బజాజ్ ఫైనాన్స్ ఫిన్‌సర్వ్ సంస్థ ద్వారా రికవరీ ఏజెంటుగా ఏలూరులో సదక్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ అనే సంస్థ పేరుతో ఏలూరు శాంతినగర్ 4వ రోడ్డులోని ఎస్‌పీసీ ఎలిమెంట్ అపార్టుమెంటులో ఒక ప్లాటులో వారి కార్యకలాపాలకు తీసుకున్నారు. అతనికి అన్నమయ్య జిల్లా ఒబిలివారి పల్లి మండలం చిన్నవరం రాంపాడు గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీమ్, విజయనగరం జిల్లా బొమ్మలవారి మండలం కడల్వాడు గ్రామానికి దొడ్డమని జాఫర్ సాహెబ్ (30)లు కర్ణాటక రాష్ట్రం నుంచి నకిలీ సిమ్‌లను కొనుగోలు చేసుకువచ్చి ఇచ్చారు. ఈ సిమ్‌ల ద్వారా రుణాలు తీసుకుని వాయిదాలు కట్టలేని వారికి ఆ సంస్థలోని సిబ్బంది అయిన వట్లూరుకు చెందిన కొమ్మిన ప్రవీణ్ కుమార్, పెదపాడులోని వినాయక మందిరం ప్రాంతానికి చెందిన గడ్డం కిషోర్ (26), ఏలూరు పోణంగి రోడ్డునకు చెందిన మధ్యాహ్నపు వంశీకృష్ణ (28), తాడేపల్లిగూడెం ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక సిపాయిపేటనకు చెందిన మురడోల అభినవ్ (25), ఏలూరు రామకృష్ణాపురానికి చెందిన ఇనుముల భాను ధనుష్ (22)లు తాము పోలీసులమని, న్యాయవాదులమంటూ ఫోన్లు చేసి బెదిరిస్తున్నారు.

బాధితుల ఫిర్యాదు

చింతలపూడి వెలమంపేటనకు చెందిన గొట్టాపు రాజ్యలక్ష్మి బోయగూడెం జీఎంఎస్‌కె (మహిళా పోలీస్)గా పనిచేస్తున్నారు. ఆమెకు ఈ ముఠాలోని ఒక వ్యక్తి ఫోన్ చేసి తాను ఏలూరు సీఐ నాగరాజు మాట్లాడుతున్నానని చెప్పి ఆమె పరిధిలోని మేడేపల్లి సుందరరావు కుటుంబ వివరాలు వెంటనే తీసుకుని ఇవ్వాలని వారితో ఫోన్ మాట్లాడించాలని బెదిరించారు. అంతేకాకుండా ఆమె పట్ల దుర్భాషలాడాడు. దీంతో ఆమె ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఏలూరు త్రి టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ముఠాపై కేసు నమోదైంది. ఏలూరు సమీపంలోని దుగ్గిరాలకు చెందిన కలిగంటి గోవిందు టైల్స్ పని చేస్తూ ఉంటాడు. ఏలూరు ఆర్ఆర్ పేటలో ఉన్న బజాజ్ ఫైనాన్స్ ద్వారా రెండు లక్షల 40 వేల రూపాయలను వ్యక్తిగత రుణంగా తీసుకుని నెలకు 9500 వాయిదాలు చెల్లిస్తున్నారు. ఇంకా 50 వేలు చెల్లించాల్సి ఉండగా అంతలో యాక్సిడెంట్ అయి మంచం పట్టాడు. ఇన్సూరెన్సు ఉండడంతో ఆ విషయాన్ని బజాజ్ ఫైనాన్స్ కంపెనీ వారికి తెలియజేయడంతో ఇన్సూరెన్సు సొమ్ము వచ్చి బాకీ తీరిపోయిందని తెలియజేశారు. అయితే అకస్మాత్తుగా అతనికి ఈ ముఠాలోని ఒక సభ్యుడు ఫోన్ చేసి తాను పోలీసు అధికారినని బజాజ్ కంపెనీకి ఇంకా బాకీ ఉందని చెల్లించకపోతే కుటుంబం మొత్తం మీద కేసు నమోదు చేస్తామని బెదిరించాడు. 50 వేల రూపాయలను వ్యక్తిగత అకౌంట్‌లో వేయించుకున్నాడు.

ముఠా సభ్యుల అరెస్టు

ముఠా సభ్యులు బెదిరింపు కాల్స్ ద్వారా ఫోన్ నెంబర్లను పరిశీలించగా అవి బెంగళూరు ప్రాంతానికి చెందినవిగా గుర్తించారు. చివరకు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈ ముఠా శాంతినగర్ నాల్గవ రోడ్డులో ఉంటున్నట్లుగా గుర్తించారు. దీంతో మంగళవారం ఉదయం ఈ ముఠాలోని 8 మంది సభ్యులను అరెస్టు చేశారు. వారి నుంచి ల్యాప్‌టాప్‌లు మూడు, డెస్క్‌టాప్ కంప్యూటర్స్ మూడు, స్మార్ట్‌ఫోన్లు 8, కీప్యాడు ఫోన్లు నకిలీ సిమ్ములు తదితర వాటిని స్వాధీనం చేసుకున్నారు.



నరసాపురం పంట కాలువలో పాలకొల్లు వద్ద మోటారు బైక్ కోసం వెతుకుతున్న యువకులు

ఫైనాన్స్ వేధింపులు

బాకీ రికవరీకి వచ్చిన వ్యక్తితో కాలువలోకి బైక్‌తో దూసుకు వెళ్ళిన బాధితుడు

పాలకొల్లు టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణానికి చెందిన ఒక వ్యక్తి బైక్‌ను ఫైనాన్స్ మీద తీసుకున్నాడు. ఫైనాన్స్ రికవరీ ఏజెంటు వసూలుకు రాగా ఏజెంటును బైక్‌పై కూర్చోపెట్టుకుని కాలువలోకి బైక్‌తో సహా దూకిన వైనం పట్టణంలో మంగళవారం సంచలనం రేపింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఒక ఫైనాన్స్ కంపెనీ వద్ద ఒక వ్యక్తి బైక్‌ను తీసుకుని వాయిదాలు చెల్లించకుండా ఉండటంతో ఫైనాన్స్ కంపెనీ ఏజెంటు మంగళవారం సదరు వ్యక్తిని కలిసి బకాయిలు చెల్లించమని అడిగాడు. వేధిస్తున్నాడన్న కారణంలో ఏజెంట్‌ను వాయిదా కడతానని, బైక్ వెనుక ఎక్కమని నరసాపురం రోడ్డులో సాయి బాబా గుడి వద్ద వంతెన వద్ద కాలువలోకి బైక్‌ను వేగంగా పోనివ్వడంతో ఇద్దరు వ్యక్తులతో సహా బైక్ కాలువలో పడిపోయింది. ఆ తర్వాత బయటకు వచ్చి ఇద్దరు పారిపోయారని స్థానికులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఏజెంటు వేధింపుల వల్లనే తాను ఈపని చేశానని కొందరితో చెప్పి పారిపోయినట్టు చెబుతున్నారు. అనంతరం యువకులు బైక్‌కోసం కాలువలో గాలింపు చర్యలు చేపట్టి బైక్‌ను బయటకు తీసుకువచ్చారు. దీనిపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

గల్ఫ్‌లో పోలవరం వాసి మృతి



పోలవరం మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పోలవరం పంచాయతీ బీసీ కాలనీకి చెందిన యూసఫ్‌కి ఇద్దరు పిల్లలు. కుటుంబ పోషణ కోసం సౌదీ అరేబియాలో డ్రైవరుగా పని చేస్తున్నాడు. తెల్లవారు ఝామున గుండెల్లో మంటగా ఉండడంతో సాటి డ్రైవరు అతనిని అంబులెన్సులో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో అందిరితో స్నేహభావంతో మెలిగే యూసఫ్ మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించడానికి అధికారులు సహకరించాలని మృతుని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

అనారోగ్యంతో పారిశుధ్య కార్మికుడి మృతి

పోలవరం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పోల వరం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు సరిపల్లి ఆనంద్ (56) సోమవారం ఉదయం అనారోగ్యంతో యడ్లగూడెం గ్రామంలో ఆయన నివాసం వద్ద మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటున్న ఆనంద్ చెందడం మృతి పట్ల ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ బాబు, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి వై.కొండలరావు, సీఐటీయూ నాయకులు బంగారు కృష్ణ, పణీ ంద్ర, వారా నాని తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెదపాడు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : అప్పనవీడు పంచాయతీ పరిధి ఎంఆర్‌సీ కాలనీలో గ్రామ పంచాయతీ చెరువులో గుర్తు తెలియని వ్యక్తిపడి మృతి చెందినట్లుగా పెదపాడు ఎస్సై కట్టా శారద సతీష్ తెలిపారు. మృతుని వయస్సు 30 సంవత్సరాలు ఉంటు ందని, ఎత్తు 5.5 అడుగులు, నలుపు టీషర్టు, జీన్స్ ఫ్యాంట్ ధరించి వున్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9440796637 నెంబరుకు తెలియజేయాలని కోరారు.

పెట్రోల్ బంక్‌లో తనిఖీలు

అత్తిలి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : అత్తిలి సూర్య పెట్రోల్ బంకులో విజిలెన్సు, పౌరసరఫరాల అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తక్కువ పెట్రోలు వస్తున్న పంపును సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్సు ఇన్‌స్పెక్టర్ డి.ప్రసాద్ కుమార్, విజిలెన్సు ఎస్ఐ కె.సీతారామ్, ఏఎస్ఓఎం రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : చాటపర్రు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో బుధవారం మరమ్మతులు చేస్తారు. చాటపర్రు, చంద్రబాబు నాయుడు కాలనీ, ఎస్సీ కాలనీ, బాబుఖాన్ గూడెం, చాటపర్రు రోడ్డు, తిమరావుగూడెం, కె దుర్గపురం ఏరియాలలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెఎం అంబేద్కర్ తెలిపారు.

భక్తులకు అన్నదానం

పెదపాడు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అప్పనవీడులో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా దాతలు తవ్వ కుటుంబరావు, లక్ష్మీసుజాత దంపతుల ఆర్థికసహకారంతో సుమారు 200 మంది భక్తులకు అన్నదానం నిర్వహించినట్లుగా ఆలయ ఈవో పి.తారకేశ్వరరావు తెలిపారు. మంగళవారం కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.


డ్రాలో పాల్గొన్న ఆంధ్రజ్యోతి బీఎం బి.హరిబాబు, సిబ్బంది, పాఠకులు

ఆంధ్రజ్యోతి పాఠకులకు బహుమతుల పండుగ

కార్ అండ్ బైక్ రేస్ విజేతల ప్రకటన
కూపన్లు తీసి విజేతలను ఎంపిక చేసిన ఎమ్మెల్యేలు బొలిశెట్టి, ఆరిమిల్లి, మద్దిపాటి



బీఎం హరిబాబుతో సీనియర్ పాఠకులు

పెంటపాడు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వార్తలు, సంచలన కథనాలతో విశేష పాఠకాదరణ పొందిన ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవ పురస్కారంగా 'కార్ అండ్ బైక్ రేస్' లక్కీ డ్రా ద్వారా బహుమతులు కూడా ఇవ్వడం అభినందనీయమని శాసనసభ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. 22వ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం తాడేపల్లిగూడెం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో పాఠకుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల విజేతల కూపన్లను ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు తీశారు. అనంతరం వారికి ఫోన్‌లు చేసి అభినందనలు తెలిపారు. దీంతో బహుమతులు గెలుచుకున్న విజేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలే స్వయంగా ఫోన్‌లు చేసి తమను విజేతలుగా ప్రకటించడంతో వారు ఉబ్బితబ్బిబయ్యారు. ఆంధ్రజ్యోతితోపాటు ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మరో 100 కన్సొలేషన్ బహుమతుల విజేతల కూపన్లను మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, బ్రహ్మయ్య అండ్ కో ఆడిటర్స్ చెరుకూరి శ్రీనివాస్, డాక్టర్ పాతూరి సుధాకర్, బీజేపీ నాయకులు ఎస్ఆర్ఆర్ఎల్ ఎస్ఎన్ రాజు, కాకర్ల మురళి, సీనియర్ పాఠకులు ప్రసాద్‌తోపాటు పెద్ద సంఖ్యలో పాఠకులు హాజరై కూపన్లను తీశారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ బి.హరిబాబు, ఎడిషన్ ఇన్‌చార్జి దేవగళ్ల రామకృష్ణ, బ్యూరో ఇన్‌చార్జి జీవీఎస్ఎన్ రాజు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ సీహెచ్ కృష్ణ,యాడ్స్ మేనేజర్ ఆర్‌బీజీ రాజు, ప్రొడక్షన్ ఆర్ఎం గారపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అశేష పాఠకుల మధ్య ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

100 మంది కన్సొలేషన్ బహుమతుల విజేతలు

1.గండికోట భానుమతి, తణుకు
2.షేక్ అమీర్, ఆకివీడు
3.నూకవల్లి శ్యామలాంబ, దెండులూరు
4.పొట్లూరి ఆదిత్య, గవరవరం
5.తత్తర నాగప్రసాద్, కొవ్వాడ
6.ఎంవీ కృష్ణకాంత్, దుంపగడప
7.బొప్పన మురళీకృష్ణ, రామచంద్రపురం
8.అడబాల సత్యనారాయణ, తేతలి
9.కోటిపల్లి దుర్గారావు, తూర్పు విప్పర్రు
10.మాగులూరి లక్ష్మి, ఎం.నాగులపల్లి
11.డి.తిలకవతి, ఏలూరు
12.షేక్ అచ్చాసాహెబ్, మార్టేరు
13.ఎన్.రేవంత్ సత్యకృష్ణ, పెదపాడు
14.బి.శ్రీనివాస్, ఆలమూరు
15.ఎం.అపర్ణ, తాడేపల్లిగూడెం
16.మాదాసు రామకృష్ణ, భీమవరం
17.వీపీ వేణుగోపాలాచార్యులు, విజయరాయి
18.పెచ్చేటి నర్సింహమూర్తి, బల్లిపాడు
19.షేక్ భాషా, ముండూరు
20.బీవీ సత్యనారాయణ, అత్తిలి
21.కట్నేని యుగంధర్, నాయుడుగూడెం
22.పాగోలు వెంకటరామకృష్ణప్రసాద్, జంగారెడ్డిగూడెం
23.ఎస్ఎన్ఎస్ గుప్తా, తాడేపల్లిగూడెం
24.నందివాడ శ్రీనివాసరావు, పాలకొల్లు
25.కాలెపు వేణుగోపాలరావు, జంగారెడ్డిగూడెం
26.వి.లాస్యశ్రీ, దువ్వ
27.కండెపు రామ్మోహన్‌రావు, టి.నర్సాపురం
28.బి.శ్రీలక్ష్మీగోపయ్యస్వామి, ఏలూరు
29.బండారు త్రివేణి, మార్టేరు
30.వై.రత్నకుమారి, ఉండ్రాజవరం
31.ఎంఎస్ఎన్‌వీ విగ్నేష్, తాడేపల్లిగూడెం
32.కె.బాబూరావు, తణుకు
33.టి.శ్రీనివాసరావు, యండగండి
34.కొండ్రెడ్డి విద్యారేఖ, ఉంగుటూరు
35.బి.లక్ష్మణరావు, శృంగవృక్షం
36.ఎస్.మయూష్ ఇషాన్, తాడేపల్లిగూడెం
37.ధనలక్ష్మి ఆయిల్స్ అండ్ ఫుడ్స్, ఏలూరు
38.ఎచ్చు రాంబాబు, బాపిరాజుగూడెం
39.శ్రీ సాయి ఎంటర్ ప్రైజస్, తేతలి వై.జంక్షన్
40.చింతల సోమేశ్వరరావు, ఏలూరు
41.గాదిరాజు కృష్ణంరాజు, చిన అమిరం
42.ఐ.నాగచైతన్య, తాడేపల్లిగూడెం
43.కోడి తేజశ్విన్, సత్రవుపాలెం, మొగల్తూరు
44.బొంతు నాగరాజు, నర్సాపురం
45.ఆర్.స్వాతికుమారి, తణుకు
46.గోరింక దాసు, ఏలూరు
47.ఎస్.కోటేశ్వరరావు, తాడేపల్లిగూడెం
48.బొంతు వెంకటతిరుమలరావు, పాలకొల్లు
49.చిలుకోటి లక్ష్మీరేవతి, తణుకు
50.పసుమర్తి నాగమల్లేశ్వరరావు, కుక్కునూరు
51.ఆర్.వెంకటసత్య సుబ్రహ్మణ్యం, మంచిలి
52.పొన్నపల్లి శివశేఖర్, మొగల్తూరు
53.మాడా పద్మావతి, చింతలపూడి
54.ఆకుల సత్యనారాయణ, నర్సాపురం
55.అడపా పూజిత, ఏలూరు
56.బంగారు నారాయణ, రేలంగి
57.ఎండీ ఫిరోజ్, తాడేపల్లిగూడెం
58.చిట్టూరి లక్ష్మీ వెంకటేశ్వరరావు, కొప్పాక
59.లక్ష్మీ వైష్ణవి, ఆచంట
60.మంచాల పద్మినికుమారి, తాడేపల్లిగూడెం
61.బర్రె కృష్ణమూర్తి, అత్తిలి
62.బూరాడ ప్రసాద్‌రావు, ఏలూరు
63.కొండేటి రత్నం, భీమవరం
64.పోసిపో చరణ్‌బాబు, మండపాక
65.కాపా సత్యనారాయణ, పాలకొల్లు
66.గోడి పెద్దిరాజు, గొరగనమూడి
67.జి.లాస్యశ్రీ రత్నప్రియ, ఏలూరు
68.మద్దాల సత్యనారాయణమూర్తి, వీరవాసరం
69.లక్ష్మీ అరుణ, నర్సాపురం
70.కొండపావులూరి జ్యోతి, దెందులూరు
71.ఎం.నాగలక్ష్మి, ముప్పర్తిపాడు
72.కూరపాటి అనంతసత్యవేణి, రామచంద్రపురం
73.సి.శివరామకృష్ణ, అత్తిలి
74.ఎన్.మహాలక్ష్మి, పెదపాడు
75.టి.నాగదానదుర్గాప్రసాద్, కొవ్వాడ
76.బీవీ కామరాజు, పాలకొల్లు
77.ఎస్‌వీ. రాజ్యలక్ష్మి, ఏలూరు
78.వి.హనుమ, తాడేపల్లిగూడెం
79.కొమ్ముల శ్రీనివాస్, పైడిపర్రు
80.డి.వరలక్ష్మి, ఏలూరు
81.కట్టా రామకృష్ణ, తడికిలపూడి
82.ఎ.అర్చన, నెగ్గిపూడి
83జి.అప్పారావు, పెంటపాడు
84.జి.నాగరత్నం, పండితవిల్లూరు
85.నీలం రాంబాబు, పెనుగొండ
86.వీఎస్ఎస్ఆర్‌పీవీ ప్రసాద్, కొవ్వలి
87.జె.శ్యామంత్ శేఖర్, జంగారెడ్డిగూడెం
88.తోటపల్లి సూర్యనారాయణ, ఆచంట
89.సీతామహాలక్ష్మి, గణపవరం
90.ఏ.వెంకటరమణ, భీమవరం
91.బొల్లిపో మోహన్‌కుమార్, ప్రత్తిపాడు
92.బి.జయలక్ష్మి, ఏలూరు
93.కొట్టే శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం
94.ఎస్‌కే.నసీన్‌బాబు, ఏలూరు
95.సోముచందన, తాడేపల్లిగూడెం
96.ముత్యాల వీరరాఘవనాయుడు, జంగారెడ్డిగూడెం
97.విశ్వనాధుని మోహన్‌రావు, భీమవరం
98.సజ్జా శ్రీనివాసరావు, కురెళ్లగూడెం
99.పెండి బ్రహ్మం, ఉండి
100.గంటా వెంకటేశ్వరి, శృంగవృక్షం

వచ్చే నెల నుంచి సొసైటీల ఆన్‌లైన్ సేవలు


మాట్లాడుతున్న ఏసుకుమార్

టి.నర్సాపురం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రైతులు సొసైటీ సేవలు వినియోగించుకోవాలని మక్కినవారిగూడెం సొసైటీ అఫీషియల్ చైర్మన్ ఏసుకుమార్, కే.జగ్గవరం సొసైటీ అఫీషియల్ చైర్మన్ టీట్ల లక్ష్మణరావు అన్నారు. మంగళవారం ఈ రెండు సొసైటీల మహాజనసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలందించడానికి కంప్యూటరీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నుంచి ఆన్‌లైన్‌లో సేవలు అందుబాటులో రానున్నాయని తెలిపారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. సంఘ సీఈఓలు ఈఓవీవీ. సత్యనారాయణ, వీరవెంకయ్యలు మహాజనసభ ఏజెండాను ప్రవేశపెట్టి జమాఖర్చులు చదివి వినిపించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, సొసైటీ మాజీ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ, బొంతు సత్యనారాయణ పాల్గొన్నారు.



పెద్దింట్లమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ .. ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో ఎమ్మెల్యే పత్సమట్ల, జనసేన నాయకులు

ఆలయాల్లో ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు

దెందులూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : దెందులూరులోని పెద్దింట్లమ్మ ఆలయ 46వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు, చింతమనేని వెంట క్లస్టర్ ఇన్‌చార్జి గారపాటి కొండయ్యచౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరావు, పెనుబోయిన మహేష్ యాదవ్, తోట యేసమ్మ పాల్గొన్నారు

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

పెదవేగి, మార్చి 25(ఆంధ్రజ్యోతి) :లక్ష్మీపురం గార్డెన్స్‌లోని చినసాయిబాబా ఆలయం 32వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని, సాయినాధునికి పూజలు నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు భారీగా హాజరై సాయినాధుని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధర్మరాజు

ద్వారకాతిరుమల, మార్చి25 (ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామిని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయ ముఖమండపంలో అర్చకులు ఆయనకు స్వామి వారి శేషవస్త్రాన్ని అందించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

వరిలో వెదజల్లే విధానంతో లాభం

పెదవేగి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వరిలో వెదజల్లే విధానం రైతులకు మరింత లాభదాయకంగా ఉంటుందని ఏలూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఫణికుమార్ అన్నారు. అంకన్నగూడెం, పినకడిమి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారిణి ఎం.ప్రియాంక ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి, మొక్కజొన్న, కొబ్బరి సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఏలూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు పి.లలితసుధ మాట్లాడుతతూ వేసవిలో అపరాల సాగు అదనపు ఆదాయానికి మార్గమన్నారు.


మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చంటి, మేయర్ నూర్జహాన్

చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు

ఏలూరు టూటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా ప్రజలు దాహార్తిని తీర్చేందుకు పెద్దఎత్తున చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ పేర్కొన్నారు. ఫైర్‌స్టేషన్ సెంటర్, బిర్లాభవన్ సెంటర్ మున్సిపల్ కార్యాలయం వద్ద మూడు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. త్వరలో మరో ఏడు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో రీమోడల్ చేసిన పాత మినీకాన్ఫరెన్స్ హాలును ప్రారంభించారు.

కొయ్యలగూడెంలో..



కొయ్యలగూడెం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల దాహార్తిని తీర్చడానికి సేవాసంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కొయ్యలగూడెం ఎస్‌ఐ చంద్రశేఖర్ కోరారు. స్థానిక గణపతి సెంటర్‌లో గణపతి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మట్టా సూర్యచంద్రరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు జ్యేష్ట రామకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, మాటూరి సుధీర్, సంకు కృష్ణ, రాచూరి మదన్, గుడిమెట్ల గంగాధరం పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

ఏలూరు కార్పొరేషన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : దేశంలో మతాల మధ్య చిచ్చుపెడుతూ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తూ పాలన సాగిస్తున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను నిర్వహిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నగరంలో ప్రచార జాత నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మన్నవ కృష్ణచైతన్య, బండి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి హేమశంకర్, కొండేటి బేబి, మావూరి విజయ పాల్గొన్నారు.

వెంకటాపురంలో నవోదయం

కామవరపుకోట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ కె.వి.ఎన్.ప్రభుకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వెంకటాపురం గ్రామంలో నవోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో అవగాహన సదస్సును జరిపారు. సారా తయారీ, విక్రయించడం, రవాణా చేయుట, డ్రగ్స్, గంజాయి మొదలగు మాదక ద్రవ్యాలన్నీ నేరాలని తెలియజేస్తూ వివరించారు.

ఠారెత్తిస్తున్న ఎండలు


జనంలేని కొత్తూరు సబ్ స్టేషన్ ప్రాంతం

కామవరపుకోట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఎండలు రోజు రోజుకి పెరగడంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఉదయం 8 గంటలకే సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని చూపించడంతో ప్రజలు వీధుల్లోకి వచ్చేందుకు భయపడుతున్నారు. ఉపాధి కూలీలు పనులకు వెళ్ళేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ప్రభుత్వం మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అపరాల సాగు ఉపయోగాలపై అవగాహన

భీమడోలు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో అపరాలు, పచ్చిరొట్ట పైర్లు వేయడం వాటి ఉపయోగాలపై రైతులకు ఏడీఏ ఉషారాజకుమారి అవగాహన కల్పించారు. భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్లు వేయడం, అపరాలు సాగు చేయడం వల్ల భూమి సారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం

ఏలూరుటూటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో ఎస్సీవర్గీకరణ బిల్లును ఆమోదించటం పట్ల ఎంఆర్‌పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్‌పేట బాబుజగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాలులో ఎంఆర్‌పీఎస్ సమావేశం ఎంఎస్‌పీజిల్లా అధ్యక్షులు కందుల రమేశ్ ఆధ్వర్యంలో జరిగింది. ఎస్సీవర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏలూరు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులుగా కొత్తపల్లి మురళీ, అధికార ప్రతినిధిగా నాగేంద్ర ఎన్నికయ్యారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు సహించేది లేదు

పెదవేగి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం పనుల్లో అవకతవకలు, నిధుల దుర్వినియోగం విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని డీఆర్పీ సీమరాజు అన్నారు. దుర్వినియోగమైన నిధులను సంబంధిత సిబ్బందినుంచి వసూలు చేస్తామని ఆయన చెప్పారు. పెదవేగి సచివాలయంలో గ్రామసర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రామసభలో ఉపాధిహామీ పథకం పనులు జరిగిన విధానంపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీమరాజు మాట్లాడుతూ ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే విచారణలో బయట పడుతుందని, ఆ మూల్యాన్ని తిరిగి చెల్లించాల్సిందేనని ఆయన స్పష్టంచేశారు.


ద్వారకాతిరుమల డిప్యూటీ తహసీల్దారు దుర్గామహాలక్ష్మికి వినతి పత్రం ఇస్తున్న కోకో రైతులు

కోకో రైతుల ఆందోళన

ద్వారకాతిరుమల, మార్చి25 (ఆంధ్రజ్యోతి): అన్‌సీజన్ కోకో గింజలను వెంటనే కొనుగోలు చేసి రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధరను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకోరైతులు స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు, కోకో రైతుసంఘాల నేతలు బొబ్బా రమేష్, నిడదవోలు సుబ్బారాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది కోకో రైతులు ధరలేక, కంపెనీలు కొనుగోలు చేయక తీవ్రంగా నష్టబోతున్నారని ఆవేదన చెందారు. నెలరోజులుగా రోడ్లెక్కి కోకో రైతులు ఆందోళన చేస్తున్నా కంపెనీల నుంచి స్పందన లేదన్నారు. అనంతరం వారు డిప్యూటీ తహసీల్దారు దుర్గా మహలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు.


సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

పీఎంఈజీపీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

జంగారెడ్డిగూడెం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని సద్వినియోగప రుచుకుని నిరుద్యోగులు ఉన్నత స్థితికి రావాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. సూర్య పంక్షన్‌హాలులో మంగళవారం ఉపాధి కల్పనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులు వ్యాపార రంగంలో ఆసక్తి ఉన్నవారికి పరిశ్రమల స్థాపనకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన (పీఎంఈజీపీ) ద్వారా వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియో గపరుచుకోవాలని అన్నారు. వ్యాపార రంగంలో స్థిరపడాలనుకునేవారు సరైన ప్రాజెక్టు రిపోర్టుతో దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యత ఇచ్చి సహకరిస్తామన్నారు.


పెదపాడు-పెరికీడు రహదారిలో రోడ్డు నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తున్న ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ జి.వెంకటేశ్వరరావు

నాణ్యతా ప్రమాణాలతో రహదారుల నిర్మాణం

పెదపాడు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : రహదారుల అభివృద్ధి, నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్అండ్‌బీ (క్వాలిటీ కంట్రోల్) చీఫ్ ఇంజనీర్ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. వంగాయగూడెం నుంచి పెదపాడు మీదుగా పెరికీడు వరకు చేపట్టిన ఆర్అండ్‌బీ రహదారి విస్తరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. వంగాయగూడెం నుంచి పెరికీడు వరకూ అప్పటికప్పుడు ఎంపిక ప్రదేశాల్లో రహదారి నిర్మాణంలో వాడిన మెటీరియల్ నాణ్యత, నిష్పత్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

కొయ్యలగూడెం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలు పరిష్కరించాలని సీపీఎంజిల్లా సెక్రటరియేట్ సభ్యురాలు ఎం.నాగమణి కోరారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పరింపూడి గ్రామ ప్రజలకు గత వైసీపీ ప్రభుత్వంలో అచ్యుతాపురం, సిద్ధప్పగూడెం, బైనేరువంతెన వద్ద పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించారని, అయితే ఆ భూముల్లో ఇళ్లు నిర్మించుకోవడానికి అసౌకర్యంగా ఉన్నందున లబ్ధిదారులు ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు సెంట్లు స్థలాలు ఇస్తామని ప్రకటించారని ఆ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200రోజులు పనిదినాలు కల్పించాలని కోరారు.

గోకుల పారిజాతగిరికి రూ.10,65,862 ఆదాయం

జంగారెడ్డిగూడెం,మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక గోకుల పారిజాతగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం మద్ది దేవస్థాన ఈఓ ఆర్‌వి.చందన సమక్షంలో ఆల యహుండీ లెక్కించారు. తొంభై రోజులకు గాను రూ.10,65,862 ఆదాయం సమకూరినట్లు ఈవో మానికల రాంబాబు తెలిపారు. స్వామి వారి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులచే స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.

శివాలయాన్ని ఎండోమెంట్‌కు స్వాధీనం చేయవద్దని బీజేపీ వినతి

జంగారెడ్డిగూడెం,మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక పంచాయతీరాజ్ కార్యాలయంలో ఉన్న శివాలయాన్ని ఎండోమెంట్‌కు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ మంగళవారం బీజేపీ నాయకులు జంగారెడ్డిగూడెంలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ ఆలయం భక్తుల సహకారంతో నడిచే చిన్న ఆలయం అని ప్రజలు,భక్తుల అభ్యర్థన మేరకు ఎండోమెంట్ శాఖ ఆలయాన్ని స్వాధీనం చేసుకోకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు తాటికొండ సుధాకర్, సీనియర్ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, నియోజకవర్గ కన్వీనర్ యేసు వరప్రసాద్, వేమూరి శ్రీనివాస్, గంటా అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిరోధంపై అవగాహన

ఏలూరు క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : వివాహాలు నిర్వహించే పురోహితులు, పాస్టర్లు, ఇమామ్‌లు తమ వద్దకు వచ్చి వివాహం నిర్వహించమని కోరిన వారి పూర్తి వివరాలు, చిరునామా ధ్రువీకరణ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే వివాహాలు జరిపించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్న ప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, చైల్డ్‌లైట్ అడ్వకసీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న డీఎల్ఎస్ఏ భవనంలో బాల్య వివాహాలు నిరోధం, బాలలపై అత్యాచారాల నివారణ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రత్న ప్రసాద్ మాట్లాడుతూ వివాహాలు జరిపే ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

పశువుల దొంగలు అరెస్టు

భీమడోలు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): భీమడోలు మండలం కురెళ్ళగూడెం గ్రామంలో పశువుల షెడ్డులో రెండు లక్షల 50 వేల రూపాయలు విలువ చేసే రెండు గేదెలు, రెండు దూడలను దొంగిలించుకుపోయిన దుండగులను పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు భీమడోలు పోలీసులు తెలిపారు. కురెళ్ళగూడెం గ్రామానికి చెందిన పెండ్యాల కిషోర్ హైవే పక్కన వేబ్రిడ్జి పశువుల షెడ్డులో గేదెలను ఉంచి మేపు కుంటూ జీవిస్తున్నాడు. ఈనెల 22వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పశువుల షెడ్డుకు వేసిన తాళాన్ని పగులగొట్టి వాటిని తోలుకెళ్ళారు. దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు భీమడోలు ఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు పి.నరసయ్య, కె.దుర్గా ప్రసాద్‌లను పోలసానపల్లి హైవే వద్ద పట్టుకున్నారు. వీరి వద్ద చోరీ చేసిన గేదెలతో పాటు అశోక్ లేలాండ్ వ్యానును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పాతనేరస్తులుగా పోలీసులు తెలిపారు.

వట్లూరు, వేంపాడులో పొలం పిలుస్తోంది

పెదపాడు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : వట్లూరు, వేంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చీడపీడలు, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి పెదపాడు వ్యవసాయాధికారి వి.ప్రదీప్‌కుమార్ వివరించారు. ఏవో ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీతో మూడో పంటకు పెసలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

అంబేడ్కర్‌వాదుల ప్రదర్శన

చింతలపూడి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : చింతలపూడి పాతబస్టాండ్ వద్ద అంబేడ్కర్ వాదులు నిరసన ప్రదర్శన మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్లలో అంబేడ్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు చెప్పుల దండ వేసి అవమానించినందుకు ఈ నిరసన తెలుపుతున్నట్టు తెలిపారు.

సారాపై దాడులు

చింతలపూడి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : నాగిరెడ్డిగూడెంలో ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపారు. ఇ.శోభన్‌బాబు, ఇ.వాణి, భూక్యా రెడ్డి అనే ముగ్గురికి చెందిన బెల్లపు ఊట 700 లీటర్లు ధ్వంసం చేశారు. మూడు లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని పరారీ కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ సీఐ పి.అశోక్ తెలిపారు.

ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు

చింతలపూడి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జామియా మసీదులో మంగళవారం సాయంత్రం ముస్లింలకు ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో కూటమి నాయకులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నూజివీడు
నూజివీడు, కైకలూరు

పెయ్యేరు కాలనీలో డ్రైనేజీ సమస్య పరిశీలన

- ఆంధ్రజ్యోతి కథనంపై స్పందన
- వైఎస్ఆర్ కాలనీలో శానిటేషన్


పెయ్యేరు వైఎస్ఆర్ కాలనీలో శానిటేషన్ చేస్తున్న సిబ్బంది

ముదినేపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం పెయ్యేరు పంచాయతీ ఏరియా లోని వైఎస్ఆర్ కాలనీలో ఏళ్ల తరబడి నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ రంగంలోకి దిగింది. "పెయ్యేరు కాలనీ వాసులను వీడని మురుగు నీటి సమస్య" అనే శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు స్పందించిన జిల్లా పంచాయతీ అధికారులు దీనిపై వివరాలు పంపాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కాలనీలో మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి జి.రమేష్ వైఎస్ఆర్ కాలనీలో మురుగునీటి పారుదల సమస్యను పరిశీలించి దుర్గంధం లేకుండా బ్లీచింగ్ చల్లించారు. శానిటేషన్ చేయించారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీకి ఇరువైపులా పంటబోదెలు ఉన్నందున మురుగునీటిని బయటకు పంపడం సమస్యగా మారిందని, కొందరు రైతులు పంట బోదెల్లోకి మురుగునీటిని పంపటాన్ని వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లారని కార్యదర్శి రమేష్ తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలపై ఆలోచించి త్వరలో కాలనీలో మురుగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

నవోదయకు నలుగురు విద్యార్థులు ఎంపిక


రేవంత్‌నాగసాయి, చిన్నం తన్విక, చందు శంకర్, లోక్ శ్రీసాయి

కైకలూరు / ముదినేపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నవదోయ పరీక్షా ఫలితాల్లో కైకలూరుకు చెందిన ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారు. మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ పరీక్షా ఫలితాల్లో కైకలూరుకు చెందిన రేవంత్ నాగసాయి, కైకలూరు మండలం వరహాపట్నం గ్రామానికి చెందిన చిన్నం తన్వికలు ఎంపికయ్యారు. వీరిని పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ముదినేపల్లి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. కొత్తపల్లికి చెందిన కొటారి చందు శంకర్, మల్లపరాజుగూడేనికి చెందిన కోరు లోక్ శ్రీసాయి వేలేరు నవోదయ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశం పొందారు.

మానికొండ రోడ్డుకు మోక్షం

ముదినేపల్లి వాసులకు తప్పిన పాట్లు



ముదినేపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): విజయవాడ నగరానికి, రాజధాని అమరావతికి వెళ్లేందుకు ఏలూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాల ప్రజలు ప్రత్యామ్నాయ రోడ్లను వెతుక్కోవాల్సిన అగత్యం తప్పింది. ముదినేపల్లి నుంచి గుడివాడ -మానికొండ మీదుగా కంకిపాడు హైవేను చేరుకునేందుకు రోడ్డును హైకోర్టు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం నెలరోజుల్లోనే అభివృద్ధి చేయడంతో వాహనాల రాకపోకలకు మార్గం సుగమం అయింది. ఇంతకు ముందు ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో ముదినేపల్లి నుంచి వివిధ రూట్లలో విజయవాడ వెళ్లేవారు. ఇప్పుడు ఈ రోడ్డులోనే ప్రయాణికులు హాయిగా విజయవాడ చేరుకుంటున్నారు. గుడివాడ భవిష్యత్ భద్రతా దళం కన్వీనర్ వై.వి.మురళీ కృష్ణ ఆధ్వర్యంలో మానికొండ రోడ్డును అభివృద్ధి చేయాలని సంతకాలు సేకరించి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దానిపై జడ్జి ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం వెంటనే పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికపై రోడ్డును అభివృద్ధి చేసింది.

నేటి నుంచి అమ్మవారి చీరల బహిరంగ వేలం పాట

కైకలూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కైకలూరు శ్యామలాంబ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల బహిరంగ వేలంపాటను ఈ నెల 26, 27, 28వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వీఎన్‌కె శేఖర్ తెలిపారు. అమ్మవారికి భక్తులు సమర్పించిన సిల్కు, నేత, వాయిల్ మొదలైన చీరలు వేలం పాటలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతీ రోజూ ఉదయం 10 గంటల నుంచి ఆలయ కార్యాలయం వద్ద దేవదాయ శాఖ తనిఖీ అధికారుల పర్యవేక్షణలో వేలం పాటలు నిర్వహిస్తారన్నారు. అయితే ఈ పాటల్లో పాల్గొనే వారికి షరతులు వర్తిస్తాయని ఆసక్తి ఉన్నవారు గమనించి పాల్గొనాలని కోరారు.

బాల్య వివాహాలు నిరోధించాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రత్న ప్రసాద్

ఏలూరు క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : వివాహాలు నిర్వహించే పురోహితులు, పాస్టర్లు, ఇమామ్‌లు తమ వద్దకు వచ్చి వివాహం నిర్వహించమని కోరిన వారి పూర్తి వివరాలు, చిరునామా ధ్రువీకరణ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే వివాహాలు జరిపించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, చైల్డ్ రైట్ అడ్వకసీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న డీఎల్ఎస్ఏ భవనంలో బాల్య వివాహాలు నిరోధం, బాలలపై అత్యాచారాల నివారణ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రత్న ప్రసాద్ మాట్లాడుతూ వివాహాలు జరిపే ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను క్షుణ్ణంగా


అక్కిరెడ్డిగూడెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో రామకృష్ణ

భూసార పరీక్షలతో రైతులకు మేలు

ముసునూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షలతో రైతులకు మేలు కలుగుతుందని ఏఈవో రామకృష్ణ అన్నారు. చెక్కపల్లి, అక్కిరెడ్డిగూడెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఎండు తెగులు, కండెలో పురుగు గమనించారు. ఏఈవో మాట్లాడుతూ రాబోయే సీజన్‌లో ట్రైకోడెర్మావిరిడి 4కేజీలు, 100కేజీలు పశువుల ఎరువులో కలిపి వారం రోజులు మూగబట్టి దుక్కిలో చల్లడం వల్ల ఎండు తెగులును నివారించవచ్చని వివరించారు. అనంతరం రైతుసేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం నిర్వహించి, భూసారపరీక్ష ప్రాముఖ్యతను వివరించారు. భూసారపరీక్ష వల్ల భూమి స్వాభావంలో లోపాలు తెలుసుకుని, వాటి నివారణకు చర్యలు తీసుకోవచ్చని తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఈవో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నవీన్‌కుమార్, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

రేపటి నుంచి మల్లేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు

మండవల్లి మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండవల్లి గ్రామంలో ఉన్న భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి 43వ వార్షిక కల్యాణోత్సవాలు రేపటి నుంచి 28 వరకు జరుగుతాయని ఆలయ ఈవో దివ్యశ్రీ తెలిపారు. రుద్రపాక దిలీప్ కుమార్ శర్మ యాజ్ఞికంలో బుధవారం ఉదయం మల్లేశ్వరస్వామిని పెండ్లికుమారునిగా, అమ్మవారిని పెండ్లికుమార్తెను చేస్తారని 27 రాత్రి స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

పెదలంక సచివాలయంలో ఒకే ఒక్కడు

ఇన్‌చార్జిలతోనే కాలక్షేపం..ప్రజలకు తప్పని ఇక్కట్లు


పెదలంక సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్

కలిదిండి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పెదలంక గ్రామ సచివాలయంలో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. మిగిలిన పోస్టులన్నీ కొంత కాలంగా ఖాళీగా ఉన్నాయి. సిబ్బందికి కొరతతో ప్రజలు పలు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో సుమారు 6 వేల మంది జనాభా ఉన్నారు. మండలంలోని కొరుకొల్లు, కలిదిండి మేజర్ పంచాయతీల తర్వాత అధిక జనాభా గల పెదలంక సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సర్వేయర్, ఫిషరీష్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, మహిళ పోలీస్, ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇన్‌చార్జ్‌లతో కాలక్షేపం చేస్తున్నారు. పని భారమంతా సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్‌పై పడింది. వైసీపీ హయాంలో సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి సిబ్బందిని పూర్తిగా నియమించలేదు. ఇన్‌చార్జ్‌లే విధులు నిర్వహిస్తున్నారు. వీరు అందుబాటులో లేకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ సిబ్బందిని నియమించాలని పాలకులకు, సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

నేడు పెద్దింటమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

కైకలూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొల్లేటికోట పెద్దింటి అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడులు హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బుధవారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఎండోమెంట్ తనిఖీ అధికారుల పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుంచి ఈ లెక్కింపు నిర్వహిస్తామని ఆసక్తి గలవారు లెక్కింపులో పాల్గొనాలని కోరారు.


సానారుద్రవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి విద్యాసాగర్

వెంకటాపురంలో మినుము కొనుగోలు కేంద్రం ఏర్పాటు

కలిదిండి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కలిదిండి మండలం సానారుద్రవరంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ వేసవి దుక్కులకు రైతులు సన్నద్ధమవ్వాలన్నారు. మినుము పంట అనంతరం భూమిని దున్నితే సారవంతమవుతుందన్నారు. వెంకటాపురంలో మినుము కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ నున్న రాజేశ్వరమ్మ, రామచంద్రరావు, మండల మత్స్య శాఖాభివృద్ధి అధికారి రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకం



మండవల్లి మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరికే గూడెంలో ఉన్న శ్రీధర్మశాస్త్ర మణికంఠ స్వామి ఆలయ 4వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు దివి శశిగోపాలాచార్యులు, భావ సత్యనారాయణాచార్యులు స్వామివారికి పండ్లరసాలు, సుగంధ ద్రవ్యములతో అభిషే కాలు చేశారు. అనంతరం అన్న సమారాధన చేశారు.


కొత్తపల్లిలో రక్షితనీటి చెరువు తవ్వకం పనులకు భూమిపూజ చేస్తున్న కూటమి నాయకులు

రక్షిత నీటి పథకం పనులకు శంకుస్థాపన

ముదినేపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం వణుదుర్రు గ్రామ పంచాయతీ శివారు కొత్తపల్లి గ్రామంలో నిర్మించనున్న రక్షిత మంచినీటి పథకానికి మంగళవారం ఎన్‌డీఏ కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ కైకలూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, ఏపీ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ భూమి పూజ చేసి మంచినీటి చెరువు తవ్వకం పనులను ప్రారంభించారు. సుమారు రూ.62 లక్షల వ్యయంతో చెరువు తవ్వకం, పైపులైన్ల నిర్మాణం, మైక్రో ఫిల్టర్‌లను ఏర్పాటు చేయనున్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణారావు, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఈడ్పుగంటి శ్రీనివాస్, సర్పంచ్ చిన్నం సుగుణరావు, తదితరులు పాల్గొన్నారు.


కలిదిండి తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ

తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం

కలిదిండి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కలిదిండి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ రామకృష్ణ మంగళవారం ప్రారంభించారు. వేసవిలో కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చటానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.బస్టాండ్‌లో, ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలన్నారు. ఆర్ఐ శ్యామల, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కూతురిని చూసేందుకు బెంగళూరు వెళితే..

దొంగలు ఇల్లు దోచేశారు


పల్లెవాడలో చోరీకి గురైన ఇంటిని పరిశీలిస్తున్న కైకలూరు ఎస్ఐ రాంబాబు

కైకలూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడిన సంఘటనపై కైకలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పల్లెవాడ గ్రామంలో దుంగా వెంకటమోహన్ ఈ నెల 17వ తేదీన తన కుమార్తెను చూసేందుకు కుటుంబంతో కలిసి ఇంటికి తాళం వేసి బెంగుళూరు వెళ్లారు. అయితే ఇంటి వద్ద పనిచేసేందుకు యాళ్ల లిల్లీ గోస్‌ను నియ మించారు. ఈ నెల 24వ తేదీ ఉదయం ఇంటి బయట శుభ్రం చేస్తుండగా తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి యజమాని వెంకట మోహన్‌కు సమాచారం అందించారు. మంగళవారం వెంకట మోహన్ స్వగ్రామానికి చేరుకొని ఇంటిని పరిశీలించగా ఇంటిలోని బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రాంబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం ద్వారా ఆధారాలను సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.


రైతు కుటుంబానికి చెక్ అందజేస్తున్న డైరెక్టర్

పాడి రైతు కుటుంబానికి రూ.50 వేలు అందజేత

క్షీరబంధు పథకంలో సాయం

చాట్రాయి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రవారిగూడెం పాల సహకార సంఘం సభ్యుడు ఉప్పలపాటి గోపాలరావు ఇటీవల మృతి చెందారు. కృష్ణామిల్క్ యూనియన్ క్షీరబంధు పథకంలో రూ.50 వేలు చెక్కును మంగళవారం మృతుని కుటుంబానికి సంస్థ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు, సంఘం అధ్యక్షురాలు బాల శేషకుమారి అందజేశారు. సూపర్‌వైజర్ నరసింహారావు, వేతన కార్యదర్శి గోపాలకృష్ణ పాడి రైతులు పాల్గొన్నారు.


రైతులకు బోనస్ అందజేస్తున్న అధ్యక్షుడు

కోటపాడు పాల సంఘంలో రూ.2.11 లక్షల బోనస్

రైతులకు పంపిణీ

చాట్రాయి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): కృష్ణా మిల్క్ యూనియన్‌కు అనుబంధ, కోటపాడు పాల సహకార సంఘ సభ్యులకు రూ 2.11 లక్షలు బోనస్‌ను మంగళవారం సంఘం అధ్యక్షుడు సోమవరపు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కృష్ణామిల్క్ యూనియన్ పాడి రైతులకు అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వేతన కార్యదర్శి కె సురేష్‌బాబు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230



నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475

పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి


బీసీ హస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాణి

ముసునూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఆర్.వి నాగరాణి అన్నారు. ముసునూరులో బీసీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి పరీక్షలపై ఆరా తీసి పలు సూచనలు ఇచ్చారు. నాగరాణి మాట్లాడుతూ పదవ తరగతిలో మార్కులను బట్టి జీవితం మలుపు తిరుగుతుందన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ఉపాధ్యాయులకు, వసతి గృహ అధికారులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్షల సమయంలో ఏవిధమైన మానసిక ఒత్తిళ్ళకు గురికాకుండా ఏమైనా సమస్యలు ఉంటే పాఠశాల ఉపాధ్యాయులు, వార్డెన్, ఇతర సిబ్బంది దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులందరూ ఐక్యతగా ఉండాలని, పెద్ద తరగతి విద్యార్థులు, చిన్న తరగతి విద్యార్థులపై జులుం ప్రదర్శించకూడదని, ఆ విధంగా చేస్తే విద్యార్థులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం భోజనం నాణ్యతతోపాటు మెను ప్రకారం గుడ్డు, అరటిపండు, చికెన్, చిక్కీలు తదితర పౌష్టికాహారం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోగా, వారు చెప్పిన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. హస్టల్ నిర్వహణపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన సహించేది లేదని, విద్యార్థులకు ఏ సమస్యలు లేకుండా ఇంటిని మరిపించే వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్ శ్రీదేవికి ఆమె సూచించారు. ఈ కార్యాక్రమంలో వసతి గృహం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల రీ ఆర్గనైజేషన్‌తో ఉత్తమ ఫలితాలు


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేడీ

నూజివీడు, మార్చి 25 (ఆంధ్రజోతి): పాఠశాలల రీ ఆర్గనైజేషన్‌తో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని విద్యాశాఖ ఆర్జేడీ నాగమణి అన్నారు. డీఈవో వెంకట లక్ష్మమ్మతో కలసి నూజివీడు డీవైఈవో కార్యాలయ పరిధిలోని పాఠశాలల ఎస్ఎంసీ ఛైర్మన్లు, హెచ్ఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం జీవో నెంబర్ 117 ద్వారా పాఠశాలల రీ ఆర్గనైజేషన్ చేపట్టిందన్నారు. ఫౌండేషన్ బేసిక్ ప్రైమరీ స్కూల్స్, మోడల్ ప్రైమరీ స్కూల్ హైస్కూల్‌గా విభజించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు హైస్కూల్లో కలిపిన విద్యార్థులను తిరిగి మోడల్ ప్రైమరీ స్కూళ్లలో కలపడం జరుగుతుందన్నారు. దీనితో మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో పూర్తి స్థాయి ఉపాధ్యాయులు అందుబాటులోకి వచ్చి విద్యా ప్రమాణాలను మరింత పెంచే అవకాశం ఉందన్నారు. సమావేశంలో డీవైఈవో సేవియా, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యానాది కాలనీలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు

నూజివీడు టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల దాహార్తి తీర్చడానికి క్రీస్తు సంఘం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని యానాది కాలనీలో వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సంస్థ ఛైర్మన్ దుర్గారావుతో కలిసి క్రీస్తు సంఘం సంక్షేమ మినిస్ట్రీస్ అధినేత నల్లమోతు వినోదరావు వాటర్ ట్యాంక్‌ను మంగళవారం ప్రారంభించారు. సంస్థ కోశాధికారి చక్రవర్తి, సభ్యులు రమేశ్, లోకేశ్, సంఘ విశ్వాసులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ ఆవరణలో కోతులను తరిమేస్తాం

ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్

నూజివీడు టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నూజివీడు ట్రిపుల్ ఐటీ ఆవరణలో కోతులను సుదూర ప్రాంతాలకు తరిమేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్, క్యాంపస్ డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో కోతుల దాడిలో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయన్నారు. క్యాంపస్‌లోని ఆసుపత్రిలో వ్యాక్సిన్ కొరత ఉందని వ్యాక్సిన్ తెప్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కోతుల బెడద నిత్యం పెరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. గతంలో మునిసిపల్ అధికారుల సహకారంతో కోతులను సుదూర ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న కార్బైట్ గన్‌తో పెద్ద ధ్వని వచ్చేలా చేయడం ద్వారా కోతులను క్యాంపస్ నుంచి దూరంగా తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.


అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు

సారా రహిత గ్రామాలే లక్ష్యం

నూజివీడు టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థుల సహకారంతో సారా రహిత గ్రామాలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఎక్సైజ్ సీఐ ఎ.మస్తానయ్య అన్నారు. పోతిరెడ్డిపల్లి, దేవరగుంట, మరిబందం, మీర్జాపురం, గొల్లపల్లి, జంగంగూడెం తదితర గ్రామాల్లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచార రథంతో ర్యాలీలను నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

చాట్రాయి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం నుంచి చీపురుగూడెంకు బైక్‌పై వస్తున్న భూక్యా ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 20 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ తెలిపారు. 300 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం చేసి, ఇతనికి బెల్లం సరఫరా చేసిన చింతలపూడి పట్టణానికి చెందిన వైష్ణవి ట్రేడర్స్‌పై కేసు నమోదు చేసినట్లు అజయ్‌కుమార్ తెలిపారు.